




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 281, పేజీలు - 09

మంగళవారం, జనవరి 23, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


## అంగరంగ వైభవంగా అయోధ్య రాముడి


# ప్రాణ ప్రతిష్ఠ

### - మందిరంలో కొలువు దీరిన బాల రాముడు



**అయోధ్య (ప్రశ్న న్యూస్)** 500 ఏళ్ల ఎదురు చూపులకు తెరపడింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు ఎంతో ఉద్విగ్నంగా నిరీక్షించిన అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుక అంగరంగ వైభవంగా పూర్తైంది. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ క్రతువు ముగిసింది. సరిగ్గా మధ్యాహ్నం 12:29:08 నుంచి 12:30:32 మధ్య కాలంలో ఈ క్రతువు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య ఈ ఘట్టం పూర్తైంది. ఆలయం వెలుపల ఏర్పాటు చేసిన స్క్రీన్స్‌లో ప్రాణ ప్రతిష్ఠ తంతుని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ప్రధాని మోదీతో పాటు 14 జంటలు ఈ క్రతువులో పాల్గొన్నాయి. ఈ ముహూర్తాన ఆలయ ప్రాంగణంతో పాటు అయోధ్య అంతా జైశ్రీరామ్ నినాదాలతో మారుమోగిపోయింది. పట్టు వస్త్రాలు ధరించి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇంత గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. అయోధ్య ధామ్‌లో రాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుక అందరినీ భావోద్వేగానికి గురి చేస్తుందని అన్నారు. మైసూరుకు చెందిన అరుణ్ యోగి రాజ్ ఈ బాల రాముడి విగ్రహాన్ని చెక్కాడు. 51 అంగుళాల ఈ రామయ్య విగ్రహం ఎత్తు 5 అడుగులు. నిజానికి బాల రాముడికి సంబంధించిన మూడు రకాల విగ్రహాలను చెక్కించింది ట్రస్ట్. అందులో దేనికైతే ఎక్కువ ఓట్లు పడతాయో

6లో



## మన రాముడొచ్చేశాడు

### ఇక టెంట్‌లో ఉండాల్సిన ఖర్మ లేదు



అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠ క్రతువు ముగిసిన తరవాత ప్రధాని నరేంద్ర మోదీ ఆలయ ప్రాంగణంలో కీలక ప్రసంగం చేశారు. ఈ సమయంలో ఏర్పాటు చేసిన వేదికపై మాట్లాడారు. ఈ సమయంలో భావోద్వేగానికి లోనయ్యారు. ఈ రోజు కోసం ఎన్నో వందల ఏళ్లుగా ఎదురు చూశామని, ఇన్నాళ్లకు ఈ కల సాకారమైందని అన్నారు. ఎన్నో శతాబ్దాల తరవాత అయోధ్యకు రాముడు వచ్చాడని అన్నారు. ఇకపై రాముడు టెంట్‌లో ఉండాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. శ్రీరామ చంద్రమూర్తి జై అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ ఆద్యంతం ఎమోషనల్‌గా మాట్లాడారు. జనవరి 22 అనేది కేవలం క్యాలెండర్‌లో ఓ తేదీ కాదని, నవశకానికి ప్రారంభం అని వెల్లడించారు. ఈ ప్రాణ ప్రతిష్ఠ తనకు అలౌకిక ఆనందాన్నిస్తోందని అన్నారు.రామ భక్తులందరికీ ప్రణామాలు చేశారు. ఎన్నో శతాబ్దాలుగా రామ మందిర నిర్మాణానికి అడ్డంకులు ఎదురయ్యాయని, ఇన్నాళ్లకు అవన్నీ తొలగిపోయాయని అన్నారు. రాముడికి మందిరం నిర్మించాలనుకునే సంకల్పంలో ఎక్కడో లోపం ఉండి ఉండొచ్చని అందుకే ఇంత ఆలస్యమైందని చెప్పారు."ఇవాళ దేశమంతా అలౌకిక ఆనందంలో మునిగిపోయింది. ఇన్నేళ్ల నిరీక్షణ తరవాత మన అయోధ్యకు రాముడు వచ్చేశాడు. ఇకపై మన రామయ్య టెంట్‌లో ఉండాల్సిన ఖర్మ లేదు. ఆయన కోసం ఇవాళ భారీ మందిరం నిర్మించాం. ప్రాణ ప్రతిష్ఠ జరిగిన ఈ రోజు క్యాలెండర్‌లో కేవలం ఓ తేదీ కాదు. ఇది నవశకానికి ప్రారంభం. రామ భక్తులందరికీ ప్రణామాలు" అని మోదీ అన్నారు.ఈ సమయంలో రాముడి గొప్పదనాన్ని ప్రస్తావించారు ప్రధాని మోదీ. రాముడే ఈ దేశ విశ్వాసం అని ఆయన పాఠాలే దేశానికి చట్టంగా మారిందని వెల్లడించారు. ఈ దేశ గర్వం, గౌరవం అన్నీ రాముడే అంటూ కీర్తించారు. అలాంటి రాముడికి తగ్గ స్థానం ఇస్తే ఆ ప్రభావం మన దేశంపై వేల ఏళ్ల పాటు నిలిచి ఉంటుందని తేల్చి చెప్పారు. "ఈ రామ మందిరం జాతిని మొత్తం మేల్కొల్పుతుంది. భారత దేశ విశ్వాసం, పునాది, గర్వం, గౌరవం..అన్నీ శ్రీరామ చంద్రుడే. మన భరత జాతి కీర్తి వెలుగొందింది ఆయన వల్లే. ఆయన చెప్పిందే మన దేశం అనుసరిస్తున్న చట్టం. ఆయనకు తగిన గౌరవం ఇస్తే ఆ కటాక్షం, ప్రభావం మన దేశంపై శతాబ్దాలు మాత్రమే కాదు..వేలాది సంవత్సరాలు ఉంటుంది" అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాణ ప్రతిష్ఠకు ముందు 11 రోజుల పాటు కఠిన దీక్షను చేపట్టినట్టు చెప్పారు ప్రధాని మోదీ. ఈ 11 రోజుల్లో దేశంలోని ప్రముఖ రామాలయాలను సందర్శించానని, అన్ని భాషల్లోనూ రామాయణాన్ని విన్నానని వెల్లడించారు. భాష ఏదైనా రాముడిపై భక్తి మాత్రం ఒకటే అని

6లో

## గుడిలోకి వెళ్లకుండా రాహుల్ అడ్డగింత

### - గుడిముందే ధర్నా



**అసోం (ప్రశ్న న్యూస్)** భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా అసోంలో పర్యటిస్తున్న కాంగ్రెస్ మాజీ చీఫ్, వయనాడ్ ఎంపీ రాహుల్‌గాంధీకి చేదు అనుభవం ఎదురైంది. అసోంలోని బటద్రవ ఆలయానికి వెళ్లేందుకు రాహుల్ గాంధీకి టెంపుల్ కమిటీ అనుమతి నిరాకరించారు. ఆయన్ని ఆలయంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ సోమవారం బటద్రవ చేరుకున్నారు. అక్కడ ఆలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా కమిటీ సభ్యులు అడ్డుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. తనను ఆలయంలోకి అనుమతించకపోవడంతో రాహుల్ ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆలయ దర్శనం కోసం ప్రయత్నించగా కమిటీ సభ్యులు ఆయనను అడ్డుకున్నారు. 15వ శతాబ్దానికి చెందిన అస్సామీ సాధువు శ్రీమంత శంకరదేవ జన్మస్థలంలో నిర్మించిన ఆలయమే బటద్రవ. గుడిలోకి అనుమతించకుండా అడ్డుకేనేంత తప్పు తాను ఏం చేశానో చెప్పాలని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. పార్టీ శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఆలయంలో గొడవలు సృష్టించడం తమ ఉద్దేశం కాదని, కాసేపు ప్రార్థన చేసుకుని వెళ్లిపోతానని అన్నారు. అయినా అనుమతించకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. తనను లోపలికి అనుమతించ వద్దంటూ ఉన్నతాధికారులు ఆదేశించడంతోనే ఆలయ కమిటీ

6లో

## హామీలు అమలు చేయకపోతే తిరుగుబాటే

### - కాంగ్రెస్‌కు కేటీఆర్ హెచ్చరిక



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కార్యకర్తలే పార్టీకి కథనాయకులు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ లో నల్లగొండ నియోజకవర్గంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యకర్తల వల్లే ఇన్నేళ్ళుగా పార్టీ బలంగా ఉందన్నారు. చివరిగా నల్లగొండ రివ్యూ చేస్తున్నామని గత 16 సమావేశాల తీరు చూస్తే కార్యకర్తలే పార్టీకి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు.

6లో



## మేడిగడ్డపై విజిలెన్స్ శాఖ సంచలన రిపోర్టు

### - భారీ స్కాం, మరమ్మతులు చేసినా గ్యారెంటీ లేదు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గత (బీఆర్ఎస్) ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీ వ్యవహారం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాశంగా మారిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని దానికి నిదర్శనమే

6లో

## రాహుల్ గాంధీకి ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలి

### - విశాఖ దీక్షలో షర్మిల



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రపై అస్సాంలో బీజేపీ శ్రేణులు దాడి చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనకు పిలుపునిచ్చారు. ఈ నిరసనలో భాగంగా విశాఖ నగర పరిధిలోని జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా

6లో

## పూలే విగ్రహంపై కవిత వర్సెస్ పొన్నం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో పూలే విగ్రహ అంశంపై కొత్త వివాదం ప్రారంభమయింది. మొదట కవిత అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం పెట్టాలని స్పీకర్ కు వినతి పత్రం ఇచ్చారు. తర్వాత సోషల్ మీడియాలో డిమాండ్ చేశారు. ఈ అంశంపై మంత్రి పొన్నం కవితపై విమర్శలు చేయడంతో రాజకీయం ప్రారంభమయింది.

**అసెంబ్లలో పూలే విగ్రహం కోసం కవిత డిమాండ్**

అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని స్పీకర్ గడ్డం

6లో

## ఏపీ రాజకీయ పార్టీలకు ఈసీ షాక్

### - ఏకంగా 5.6 లక్షల ఓట్ల తొలగింపు




అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో రాజకీయ పార్టీలకు ఎన్నికల వేళ ఈసీ భారీ షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో ఎన్నికల్లో లబ్ది పొందేందుకు వీలుగా ప్రధాన పార్టీలైన వైసీపీ, టీడీపీ భారీ ఎత్తున ఓట్లను చేర్పించే

6లో

## మెట్రో ఫేజ్ 2 విస్తరణకు రూట్ మ్యాప్ ఖరారు

### - కొత్తగా 70 కి.మీ విస్తరణ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. మెట్రో ఫేజ్ 2 విస్తరణకు కొత్తగా రూట్ మ్యాప్ తాజాగా ఖరారైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఫేజ్ 2 రూట్ మ్యాప్ను సిద్ధం చేసిన మెట్రో అధికారులు, 70 కిలో మీటర్ల కొత్త మెట్రో రైలు మార్గాన్ని నిర్మించేలా ప్రతిపాదనలు

6లో

## మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో భారీ పేలుడు

### - పేలిన గ్యాస్ సిలిండర్లు



6లో

# మంథనిలో త్రీడీ హనుమాన్ చిత్రీకరించిన శివరామకృష్ణ



మంథని( ప్రశ్న న్యూస్) మంథని అయ్యప్ప దేవాలయం నుండి ప్రారంభం కానున్న సీతారాముల శోభయాత్రను పురస్కరించుకొని, పట్టణానికి చెందిన అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ సింగారపు శివరామకృష్ణ అయ్యప్ప దేవాలయంలో దాదాపు 24 అడుగుల పొడవు, 6 అడుగుల వెడల్పుతో త్రీడి హనుమాన్ ని చిత్రీకరించారు. అయోధ్య రామ మందిరంలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శివరామకృష్ణ, తన తన భార్య మౌనికతో కలిసి ఈ త్రీడి చిత్రాన్ని చిత్రీకరించారు. ఈ త్రీడీ హనుమాన్ ను చూసి భక్తులు, అభిమానులు శివరామకృష్ణ కుటుంబానికి అభినందనలు తెలియజేసినారు.


## అయోధ్యలో జరిగే శ్రీ రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా శ్రీ రాముని శోభా యాత్రలో పాల్గొన్న దుద్దిల్ల శ్రీను బాబు



మంథని( ప్రశ్న న్యూస్)పుర వీదుల్లో శోభయాత్ర రథాన్ని నడిపిన దుద్దిల్ల శ్రీను బాబు మంథని మున్సిపల్ పరిధిలో అయోధ్యలో జరుగుతున్నటువంటి శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా పట్టణములో శ్రీ అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి మంత్రపురి(మంథని) పురవీధుల్లో శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకునీ అనంతరం శోభయాత్రలో పాల్గొన్న రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. సోదరులు దుద్దిల్ల శ్రీనుబాబు. మంథని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని శ్రీను బాబు ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.

# అందరి బంధువయ్యా అయోధ్య రామయ్య

### అంతా రామాయణం ..!! మన బతుకంతా రామయ్య



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీరామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజల మరియు దాతల సహాయంతో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కిష్టాపూర్ గ్రామంలోని ఒక పండుగ వాతావరణం లో చిన్న పెద్ద అని తేడా లేకుండా వైభవంగా నిర్వహించారు గ్రామ ప్రజలు మాట్లాడుతూ మనం గమనించగాని, భారతీయ భాషలన్నిటిలో రామాయణం, ప్రతిధ్వనిస్తు, ప్రతిఫలాస్తు ప్రతిబింబిస్తూ ఉంటుంది తెలుగులో కూడా అంతే ఎంత వివరంగా చెప్పినా అర్థం కాకపోతే రాత్రంతా రామాయణం విని పొద్దున్నే సీతకు రాముడు ఏమవుతాడని అడిగినట్లే ఉంటుంది చెప్పడానికి వీలు కాకపోతే అబ్బో అదొక్క రామాయణం అంటూ కవిత్వాలతో గ్రామ ప్రజలను ఆకట్టుకున్నారు భక్తి జనుల మధ్య భజన పాటలు వింటుంటే ఒళ్లంతా పులకరిస్తుందని భక్తులు వాపోయారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాల రాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మాదాపూర్ డివిజన్ లోనీ గుట్టల బేగంపేట్ లో రామా భక్తులు ఘనంగా పూజ నిర్వహించి అనంతరం కేసరి ప్రసాదం భక్తులకి పంచారు. ఐదు వందల సంవత్సరాల నుండి ఎదిరి చూస్తున్న భారతీయుల కల నెరవేరిందని, వనవాసం వీడి అయోధ్యకు చేరుకున్నాడని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ప్రసాదలు స్వీకరించారు.

# కోట్లాది భారతీయుల నమ్మకానికి ప్రతీక అయోధ్యలో రామ మందిరం



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) అయోధ్య బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సాయి బృందావన్ కాలనీ అసోసియేషన్ ప్రణయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసి అఖండ దీపారాధన చేశారు. అందులో భాగంగా 41 రోజుల పాటు జరిగే ఆరాధన కార్యక్రమంలో ప్రతి రోజూ దీపం వెలిగేలా నూనే వేసి ఘనంగా అఖండ దీపం వెలిగించి స్వామిని ఆరాధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ రావు, శ్రీనివాస్, రవికుమార్, నిరంజన్ చారి, వెంకటరమణ, సురేష్ రాథోడ్, ప్రవీణ్, అభిషే, చందేశ్వర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ కాలనీ, తారానగర్ విద్యానికేతన్ స్కూల్ ఆవరణలో హుడా ట్రేడ్ సెంటర్ లోని రామాలయంలో బాల రాముడి విగ్రహం ప్రాణ ప్రతిష్ట మహోత్సవం నేపథ్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ విచ్చేసి రామనామ స్మరణకు పాత్రులయ్యారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయంలో నిర్వహించిన శ్రీ రామ యజ్ఞంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత 500 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న మన అయోధ్యలో రామయ్య దేవాలయ స్థలములో యావత్ భారత దేశ హిందువులు అందరూ కలిసి నూతనంగా నిర్మించుకున్న దివ్య ఆలయంలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ ను పురస్కరించుకొని ఇక్కడ మీ అందరి మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుద్ యాదవ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, పవన్ కుమార్, మహేష్, గోపాల్ యాదవ్, గడ్డం రవి యాదవ్, బస్వరాజ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, బుచ్చి రెడ్డి, పవన్, సుభాష్ రాథోడ్, సాయినందన్, రవికిరణ్, రంజిత్, సుశాంత్ ఆలయ సంబంధిత నిర్వాహకులు, తదితర కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట వేడుకలు

- శ్రీ రామచంద్ర విజయోత్సవ రథయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- వందల సంవత్సరాల కల సాకారం అయిన వేళ ఎక్కడ చూసినా శ్రీరామ నామ స్మరణే



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) అయోధ్య శ్రీ రామ మందిర భవ్యక్షేత్రం ప్రారంభోత్సవం శుభసందర్భంగా అయోధ్య రామ మందిరంలో శ్రీ బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ శుభసందర్భంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ దుర్గా మైసమ్మ దేవాలయం వద్ద ఇస్కాన్ టెంపుల్ కూకట్ పల్లి ఆధ్వర్యంలో శ్రీ రామచంద్ర విజయోత్సవ రథయాత్రను కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు,దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు,గోటిముక్కల వెంగళరావు ,ఇస్కాన్ భక్తుల బృందం స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జై శ్రీరామ్ ఆకృతిలో సీఎంఆర్ విద్యార్థుల ప్రదర్శన



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) సోమవారం ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరంలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం పురస్కరించుకుని గాజులరామారంలోని సీఎంఆర్ పాఠశాల విద్యార్థులు జైశ్రీరామ్ అనే పదాకృతిలో కూర్చొని శ్రీరాముడిపై తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ ప్రదర్శన అందరినీ ఎంతగానో ఆకట్టుకోగా పాఠశాల యాజమాన్యంతో పాటు పలువురు విద్యార్థులను అభినందించారు. కులమతాలకతీతంగా సీఎంఆర్ పాఠశాలలో విద్యార్థులు అన్ని పండుగలను జరుపుకోవడం ఒక ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.

# ఊరంతా బల రాముని ప్రాణ ప్రతిష్ట అంగరంగ వైభవంగా పూజలు



వాజేడు (ప్రశ్న న్యూస్ )వాజేడు మండలం ఏడుచర్లపల్లి కొత్తూరు గ్రామంలోఅయోధ్యలో శ్రీరామ మందిరంలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని ,అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను ఆంజనేయ స్వామి ఆలయంలో ఇంటిల్లిపాదిగా అందరూ వచ్చి అక్షింతలను వ్యక్తిగతంగా నెత్తిన ధరించి తీసుకెళ్లారు. ఇట్టి అక్షింతలను వృద్ధి చేసుకొని శుభకార్యాలకు పెద్దవారి దగ్గరనుంచి ఆశీర్వాదాలు తీసుకునేటప్పుడు పిల్లలకు ఆశీర్వాదాలు ఇచ్చేటప్పుడు ఉపయోగించాలని , పంతులుగారు చెప్పడం జరిగింది మధ్యాహ్నం 12:30 కు మహిళలు హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రం ఇంటిదగ్గర ఐదు దీపాలను వెలిగించి శ్రీరాముడి అక్షంతలతోటి ఇంట్లో పెద్దవారి దగ్గర ఆశీర్వాదం తీసుకోవాలని ప్రాణ ప్రతిష్ట పూజ నిర్వహించిన పంతులుగారు వివరించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాల రాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు

### - రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో వాల్గోట్ వెళ్లే దారిలో ఉన్న రామ మందిర్లో అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఇక్కడ కూడా పూజలు యజ్ఞ హోమాలు నిర్వహించి అన్న సత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందు బంధువులు అందరూ భజన చేస్తూ 12 గంటల 29 నిమిషాలకు ప్రత్యక్ష ప్రసారం కొరకు ఎల్ఈడి ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందువుల చిరకాల కోరిక 500 ఏళ్ల నుంచి వేచి చూస్తున్నా నెరవేరిన సందర్భంలో అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి సతీమణి,మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, సుభాష్,ఇందు బంధువులందరూ పాల్గొన్నారు.

# మా గ్రామానికి ప్రభుత్వ సేవలు ఒకటే మండలంలో జరగాలి




ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ రేకులపల్లి గ్రామంలో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని సర్పంచ్ గల్లాడి రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే భారీ ఆరోగ్య హామీ కార్యక్రమం పీఎం జన ఆరోగ్య యోజన ఏటా కుటుంబానికి ఐదు లక్షల ఆరోగ్య భీమా 75 లక్షల ఆయుష్మాన్ కార్డులు ఇచ్చారు. 5213 ఆరోగ్య శ్రేయ కేంద్రాలు ప్రారంభించడం ద్వారా తెలంగాణ ప్రజలకు ఉచిత సార్వత్రిక ప్రాథమిక ఆరోగ్య సేవలు ప్రారంభించారు. పీఎం భారతీయ జన ఔషధీ పరియోజన అందుబాటు ధరలలో నాణ్యమైన మందులు లభ్యత రాష్ట్రంలో పనిచేస్తున్న జన ఔషధీ దుకాణాలు1086 వరకు ఉన్నాయి. సాధికారతపై మహిళలకు భరోసా ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఇవ్వడం జరిగింది. ఇప్పటికీ గ్యాస్ కనెక్షన్లు లేని ఇంటికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందిస్తామని గ్యాస్ ఏజెన్సీ రాజేశ్వర్ అన్నారు. ప్రగతి ప్రధాన దూసుకుపోతున్న తెలంగాణ ప్రజలకు అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ సదుపాయాల కల్పన దిశగా బీబీనగర్ లో ఏమ్స్ నిర్మాణం ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు అంతర్జాతీయ స్థాయి పరిశోధన వేదిక హైదరాబాదు నగరంలో పౌర విమానయాన సంస్థ కాజీపేటలో 500 కోట్ల విలువైన రైల్వే తయారీ యూనిట్ ఏర్పాటు హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుతో రోజువారి ప్రయాణికులకు చిక్కులేని ప్రయాణ సదుపాయం నగర రోడ్లపై రద్దీ తగ్గడానికి తోడ్పాటు ఇలాంటి కార్యక్రమాలు ఇంకెన్నో నిర్వహిస్తున్నారు. అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో రేకులపల్లి సర్పంచ్ గల్లడి రాజేందర్, ఎంపీటీసీ కరుణాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ మర్కంటి లావణ్య, దుమాల రామచందర్, లక్కం గంగవ్వ, వేముల చిన్న గంగాధర్ గౌడ్, లతా, మర్కంటి కిష్టయ్య, శీలం స్వప్న, గుజ్జుల భాగ్య, తేనెటీ శ్రీకాంత్, లావుడియా సునీత, బద్దం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## చేయి చేయి కలుపుదాం ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు అందిద్దాం


**- సర్పంచ్ వెంకటేష్**




ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ దుబ్బాక గ్రామంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర దుబ్బాక సర్పంచ్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. గవర్నమెంట్ చెప్పిందని మీటింగ్ ఏర్పాటు చేసి మామా అనిపించే కంటే ప్రతినెలా ఒకరోజు ప్రజల వద్దకు అధికారులు వచ్చి ఈ పథకాలు మీకు ఉన్నాయి అని వాళ్లను అన్ని రకాలుగా ఒప్పించి పథకాలను అమలుపరిస్తే పల్లెలు అభివృద్ధి చెందుతాయని సర్పంచ్ వెంకటేష్ అన్నారు. శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీలు, ఆశాలు అంటూ వాళ్లను పథకాల కొరకు చెప్పమనే కంటే అధికారులు వచ్చి చేస్తేనే ప్రజలు నమ్ముతారు. బ్యాంకు అధికారులు లావాదేవీలు జరుగుతున్న ఆయా అకౌంట్ కు సంబంధించిన వ్యక్తులకు చెప్పి ఇన్సూరెన్స్ కేంద్ర గవర్నమెంట్ చెప్పిన ఇన్సూరెన్స్‌ను చేపియాలని ఆయన అన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూనే పునాదులు గట్టిగా ఉంటేనే ఇల్లు గట్టిగా ఉంటుంది అన్న చందంగా గర్భం ఏర్పడిన నుంచి స్కూలుకు పోయేవరకు అంగన్వాడీ లో సేవలు చేస్తున్నారు వాటిని సద్వినియోగం చేసుకోవాలి ధృడామైన భారత దేశాన్ని నిర్మించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ నిధులతో ప్రజల సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల వారికి తెలియడం లేదు వారు వినియోగించడం లేదని భారత వికసిత్ భారత్ సంకల్పయాత్ర అని పథకాలు అందరికీ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్, ఎంపీటీసీ గంగాధర్ ఉప సర్పంచ్ ప్రతాప్ గౌడ్, శేఖర్ రెడ్డి ఎంపీడీవో లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఏవో పై చర్యలు తీసుకోవాలి





ఏటూరునాగారం(ప్రశ్న న్యూస్) విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఐటీడీఏ అధికారులపై గిరిజన విద్యా విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏఓ కిరణ్ పై చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి ములుగు డివిజన్ అధ్యక్షులు పోడెం శోభన్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవో సక్రమంగా విధులకు హాజరు కావడం లేదుని తరచూ కోర్టు కేసులంటూ తిరుగుతూ విధులకు దుమ్మా కొడుతున్నాడని ఆరోపించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయంకు వచ్చిన సమస్యలు విన్నవించిన ఆదివాసీల సమస్యలు పరిష్కరించకుండా ఆదివాసీలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు గిరిజన దర్బార్ ఉన్నప్పటికీ ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి సాక్షిగా నామమాత్రంగా విధులకు హాజరై రిజిస్టర్లో సంతకాలు పెట్టుకొని విధుల దుమ్మా కొట్టడం జరిగిందని వాపోయారు. ఏవో పై చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించకుంటే ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## శ్రీరాముడి పూజల్లో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) సోమవారం ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా నిజాంపేట్‌లోని వివిధ ఆలయాల్లో నిర్వహించిన శ్రీరాముడి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కొలన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీరామచంద్రస్వామి ఆలయాల్లో నిర్వహించిన యాగంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అయోధ్యలో జరిగిన శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని భక్తులతో కలిసి ప్రత్యక్ష ప్రసారాల ద్వారా వీక్షించి శ్రీనివాస్‌రెడ్డి భజనలను తిలకించారు. అనంతరం రాజీవ్ గృహకల్ప శివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో, అన్నదాన కార్యక్రమంలో ముఖ్య ఆహ్వానితులుగా కొలన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా సైదప్ప బస్తిలోని దుర్గమ్మ గుడిలో, అంబేద్కర్ విగ్రహం దగ్గర పోచమ్మ గుడిలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో కొలన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని పండితులచే ఆశీర్వచనాలు పొందారు.

## ప్రైవేటు బస్సు బోల్తా.. ప్రయాణికులకు గాయాలు

**తిరుపతి** భాకరాపేట ఘాట్ రోడ్డు లో ప్రవేట్ బస్సు బోల్తా పడింది. ఘటనలో నలుగురికి కాళ్ళు చేతులు విరగ్గా పదిమందికి చిన్న పాటి గాయాలు అయ్యాయి. తిరుపతి-మదనపల్లి ప్రధాన రహదారి లోని చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల భాకరాపేట ఘాట్ రోడ్డు ఓ మలుపు వద్ద ఘటన జరిగింది. బళ్ళారి నుంచి చెన్నైకి 40 మంది ప్రయాణికులతో వస్తున్న ప్రవేట్ బస్సు తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో ప్రమాదానికి గురయింది. బ్రేక్ ఫెయిల్ కారణంగా ప్రమాదం జరిగిందని డ్రైవర్ అంటున్నాడు. గాయాపడినవారిని అంబులెన్స్ లలో తిరుపతి రుయా ఆస్పత్రి కు తరలించారు. ప్రమాద ఘటన స్థలానికి చేరుకున్న చంద్రగిరి పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.

## శ్రీరాముడి సేవలో డిప్యూటీ మేయర్ దంపతులు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) సోమవారం ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరంలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం పురస్కరించుకుని నిజాంపేట్ పరిధిలోని పలు ఆలయాల్లో జరిగిన శ్రీరాముడి పూజా కార్యక్రమాల్లో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ శనిగల ప్రణయ ధన్‌రాజ్ యాదవ్ దంపతులు పాల్గొన్నారు. శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెూమం,



పూజాకార్యక్రమాల్లో మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి, గ్రామ పెద్దలు కొలన్ లీడర్ నర్సింహారెడ్డి, కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యక్షులు రాజ్‌మోహన్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు రాము పంతులు, శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిజాంపేట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయోధ్య రామమందిరంలో జరిగిన శ్రీరామవిగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రత్యక్ష ప్రసారాల ద్వారా భక్తులు తిలకించగా ఆలయం జై శ్రీరామ్ అంటూ రామ నామ స్మరణలతో మార్మోగింది. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా 191 ఎన్టీఆర్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామచంద్రస్వామి పల్లకి సేవ శోభయాత్రలో డిప్యూటీ మేయర్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి సీఐ ఉపేందర్‌రావు, ఎస్ఐలు సత్యనారాయణ, రమేష్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయప్రసాద్, కార్పొరేటర్లు ప్రణయ ధన్‌రాజ్ యాదవ్, రవికిరణ్, కోఆప్షన్ సభ్యులు, తలారి వీరేష్, సీనియర్ నాయకులు బొర్రా చందు, సురేష్ యాదవ్, ఆలయ కమిటి సభ్యులు బైండ్ల నగేష్, నాగరాజ్ యాదవ్, తలారి సాయి, ప్రవీణ్ ప్రేమ్, లక్ష్మారెడ్డి, మహేందర్, మహిపాల్, సుధాకర్‌రెడ్డి, గ్రామపెద్దలు, సీనియర్ నాయకులు కూరాకుల రాము, 7వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంజునాథ్, నాయకులు తలారి సాయి, యువనాయకులు ఆనంద్‌రెడ్డి, 191 ఎన్టీఆర్ నగర్ అధ్యక్షులు కృష్ణ, ఉపాధ్యక్షులు శోభారాణి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కాలనీవాసులు రాజేష్, పూర్ణ, మల్లేష్, పవన్, నర్సింహ, మధు, నర్సింహనాయక్, శేఖర్ చిన్ను, కోటి, జితేందర్, శంభు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## అంతా రామమయం





సుల్తాన్ బజార్ (ప్రశ్నాన్యూస్) అయోధ్య రాముని ప్రాణప్రతిష్టను పురస్కరించుకొని సుల్తాన్ బజార్ పరిధిలోని కృపారాంబాగ్ వీధిలో పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ధనలక్ష్మి మైసమ్మ ఆలయ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యకక్రమాలలో పెద్ద స్క్రీన్లను ఏర్పాటు చేసి అయోధ్య రామయ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రసారం చేసారు. అనంతర పూజల అనంతరం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన అన్నప్రసాద వితరణ కార్యక్రమం సాయంత్ర వరకు సాగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భారీగా పాల్గోని జై శ్రీరామ్ అనే నినాధాలతో వీధినంతా ఉద్రూతలూగించారు

## మల్కాజ్ గిరిలో రామానామ సంకీర్తన

**మల్కాజిగిరి** అయోధ్య శ్రీరామ మందిరంలో విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకొని మల్కాజిగిరి వ్యాప్తంగా అంగరంగ వైభవంగా కాలనీలు ,అపార్ట్మెంట్లు, దేవాలయాలు ముస్తాబయ్యాయి. కార్ సేవ లో పాల్గొన్న తొందర కార్యకర్తలు ఉదయం నుండి రామనామ సంకీర్తనతో ప్రారంభించి రోజు మొత్తం అనేక కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. ఈ నగర సంకీర్తన కార్యక్రమం సఫిల్ గూడా నుండి ప్రారంభమై మల్కాజిగిరి వరకు కొనసాగింది.

## వేములవాడలో ప్రత్యేక పూజలు

**రాజన్న సిరిసిల్ల** అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవం, బాల రామునికి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు వేదమంత్రాలతో నిర్వహించారు.

శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పంచోపనిషత్ ద్వారాభిషేకాన్ని గావించారు. సమ్మక్క సారక్క జాతర కంటే ముందు వేములవాడ రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితి ఆలాగే కోడె మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు

## రామనామ స్మరణతో మారుమ్రోగిన శ్రీసాయి బాలాజీ హెూమ్స్



బడంగ్ పేట్ (ప్రశ్నాన్యూస్) హిందువుల శతాబ్దాల కల నెరవేరి అయోధ్యలో నిర్మించిన భవ్య, నవ్య, దివ్య మందిరంలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట జరగడంతో ప్రజలలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. శాతాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యను ఎంతో సామరస్యంగా పరిష్కరించి ప్రస్తుతం అయోధ్య శ్రీరాముడి ఆలయం ప్రారంభోత్సవం చేసిన తరుణంలో హిందువులంతా ఆనంద తన్మయత్వంలో ఊగిసలాడుచున్నారు. ఈ నేపద్యంలో దేశమంతా జై శ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ పరిధిలోని



శ్రీసాయి బాలాజీ కాలనీ పేస్ 2 లో పండగ వాతావరణం సంతరించుకుంది. ప్రతి ఇంటిపై కాషాయం జండాలను ఎగరవేసి గుమ్మాలను పచ్చని తోరణాలు, పూల దండలతో అలంకరించుకొని సాంప్రదాయబద్దంగా పూజా కార్యక్రమాలను నిర్వహించుకొని ఇటీవల అయోధ్య నుండి తెచ్చి ఇంటింటికి పంచిన పవిత్ర అక్షంతలను తలలపై వేసుకొని తన్మయత్వం పొందారు. అలాగే సాయంత్రానికి ప్రతి ఇంటిలో రామ జ్యోతులను వెలిగించి దీపావళీ పర్వదినాన్ని జరుపుకున్నారు.

**- దేవతల గుట్టపై**

ఇక బడంగ్ పేట్ పరిధిలోని దేవతల గుట్టపై వెలసిన స్వయంభూ అంజనేయస్వామి దేవాలయలో ఆయోధ్య రాముని ప్రాణ ప్రతిష్టా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ పూజారి ఇంద్రమని దూబే, మందాడి శివారెడ్డి,కళ్ళెం నిరంజన్ రెడ్డి, సంతోష్ రెడ్డి, శేఖర్ రెడ్డి పాల్గోన్న అయోధ్య రాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. దీనిలో భాగంగా గోస్వామి తులసీదాస్ జీ రచించిన రామచరిత్ మానస్ యొక్క సుందరకాండ పారాయణాన్ని నిర్వహించారు.శ్రీరాముని తీర్థ ప్రసాదాన్ని పంపిణి చేసారు.

**శ్రీసాయిబాలాజీ హెూమ్స్ పేస్ 2 లో**

ఇక శ్రీ సాయిబాలాజీ పేస్ 2 కాలనీలో ఆయోధ్య రాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక పూజా, భజన కార్యక్రమాలలో కాలనీ ప్రజలు పాల్గోని పవిత్ర అక్షంతలతో బాల రాముని ఆశీస్సులను పొంది రాముని కృపకు పాత్రులైన్నారు. అనంతరం కాలనీలో సీతారామచంద్రుల విగ్రహలను ఉరేగింపుతో ర్యాలీ నిర్వహించారు.

## శ్రీశైలం మల్లన్నసేవలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి

**- అయోధ్యలో రామ్ లాల ప్రాణప్రతిష్ట సందర్భంగా మల్లన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు**




శ్రీశైలం ( ప్రశ్న న్యూస్) శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారిని ఏపీ బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి శ్రీస్వామి అమ్మవారిని దర్శించుకున్నారు దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న పురందేశ్వరికి ఆలయ మర్యాదలను అనుసరించి



అర్చకులు,వేదపండితులు ఆలయ అధికారులు స్వాగతం పలికారు అనంతరం పురంధేశ్వరి శ్రీస్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు దర్శనంతరం బీజేపీ అధ్యక్షురాలకు అమ్మవారి ఆశీర్వచన మండపంలో అర్చకులు, వేదపండితుల నుండి ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు శ్రీస్వామి అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు బీజేపీ అధ్యక్షురాలతోపాటు జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరి, ఉమ్మడి జిల్లాల బీజేపీ ముఖ్య నాయకులు వున్నారు దర్శనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈరోజు పుణ్యదినంగా భవిస్తున్నని ఎన్నో శతాబ్దల ఆందోళన ఫలితంగా మన కళ సహకారం చేసుకున్నామని అన్నారు 12 నుండి ప్రతి ఒక్కరు టివి లైవ్ ద్వారా వీక్షించి దివ్య అనుభూతి పొందాలన్నారు శ్రీరాముడు, మల్లికార్జునస్వామి చల్లని చూపు తెలుగు వారందరి మీద ఆంధ్ర రాష్ట్రంపై ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం దేవస్థానం కళావేధిక వద్ద అయోధ్యలో శ్రీబాలరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తులతో కలసి ఎల్ ఈడి స్క్రిన్ ద్వారా పురందేశ్వరి, బీజేపీ నాయకులు వీక్షించారు.

## ఫిబ్రవరి 10న మాదిగల

# యుద్ధభేరి మహాసభ

**– సీమాంధ్ర ఎంఆర్పిఎస్ అధ్యక్షులు పందింటి సుబ్బయ్య**

**నెల్లూరు** మాదిగలకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలన్న ప్రధాన లక్ష్యంతో నెల్లూరు జిల్లా కేంద్రంలోని నర్తకి సెంటర్లో ఫిబ్రవరి 10న మాదిగల యుద్ధభేరి మహాసభను నిర్వహిస్తున్నట్లు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పందింటి సుబ్బయ్య మాదిగ పేర్కొన్నారు. సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన మాదిగల ఆత్మీయ సమావేశంను ఆదివారం నిర్వహించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ మాదిగలను ఓటు బ్యాంకుగా మాత్రమే ప్రస్తుత రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని, తమ వాటా ప్రకారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ స్థానాలను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.మాదిగల్లో పూర్తిస్థాయి చైతన్యవంతం తీసుకువచ్చేందుకు నిరంతరం పని చేస్తున్నామన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మాదిగలకు ఎవరైతే సీట్లు కేటాయిస్తారో వారికే మాదిగల అంతా అండగా ఉంటారని ప్రకటించారు. మాదిగల యుద్ధభేరి మహాసభకు పెద్ద ఎత్తున జిల్లాలోని మాదిగలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కుడుముల సుబ్బారావు, బద్దేపూడి పూడి రవీంద్ర, పలిగిల చిన్నయ్య, బద్దెపూడి వెంకట్రావు, తాటిపర్తి రఘు, మల్లిఖార్జున, కామేష్, సిత్తారి రత్నయ్, కోంగి శ్రీను వాస్, హరి, చంటి, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి

## పాలకమండలి కమిటీ ప్రమాణ స్వీకారం

**– పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ .**



**నెల్లూరు** నెల్లూరు నగరంలోని స్థానిక రంగనాయకుల పేట ప్రాంతంలో వెలసియున్న శ్రీ రంగనాయకుల స్వామి దేవస్థాన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు నగర శాసనసభ్యులు పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లుతో కలిసి పోతన పాలకమండలి చైర్మన్ మరియు సభ్యులతో ప్రమాణ స్వీకారం పాలకమండలి చైర్మన్గా మంచి కంటి శ్రీనివాసులు ప్రమాణ స్వీకారం చేశారు .పాలక మండలి సభ్యులు ఆయనతోపాటు పాలకమండలి సభ్యులు మనసా వాచా కర్మణా దేవాలయ నియమ నిబంధనలకు లోబడి తమ వంతు బాధ్యతగా విధులు నిర్వహిస్తామని ఈ సందర్భంగా చైర్మన్ మంచి కంటి శ్రీనివాసులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తూ, తమ పాలక మండలి కాల పరిధిలో ఆలయ అభివృద్ధికి, భక్తుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. శ్రీ తల్పగిరి స్వామి సన్నిధిలో సేవలు అందించే భాగ్య కలిగినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.శ్రీ తల్పగిరి రంగనాథస్వామి ఆలయం నందు జరిగిన నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న నగర శాసనసభ్యులు డా? పి.అనీల్కుమార్ ఆలయ ఛైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు పిన్నపరెడ్డి రాజేంద్ర, వేలూరు శ్రీనివాసులు, సాదా గోపి, బల్లవోలు రమణయ్య, ఎర్రబోలు మాధవి, అడపా లక్ష్మి, బాగి ప్రియాంక, వీరేపల్లి పద్మజలకు అభినందనలు తెలియజేశారు.ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రాచీన కాలం నాటి దేవస్థానానికి సేవ చేసుకోవడం ఎంతో భాగ్యమని, కమిటీ సభ్యులందరూ సమన్వయం చేసుకుంటూ దేవస్థాన అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి సన్నపురెడ్డి పెంచలరెడ్డి, కార్పొరేటర్లు షేక్ అస్మ, గుంజి జయలక్ష్మి, ఏ.పి. ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట

# సందర్భంగా భారీ ర్యాలీ



**బెతంచర్ల** అయోధ్యలో శ్రీరాముని మందిరంలో ప్రాణ ప్రతిష్ట సందర్భంగా బెతంచర్ల పట్టణంలోని హిందూ సోదరులు శ్రీరాముని విగ్రహానికి పూజలు నిర్వహించి గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ హిందువుల చిరకాల కోరిక అయినా రామ మందిరం నిర్మాణం పూర్తి చేసి అందులో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేసినందుకు ప్రధానమంత్రి మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా శ్రీరాముని నామస్మరణతో మారుమోగాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హిందూ సోదరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నామంతో మారుమోగిన దేవాలయాలు

**తుగ్గలి** అయోధ్య నందు బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం రోజున మండల పరిధిలోని గ్రామాలలోని శ్రీరాముని మరియు ఆంజనేయ స్వామి దేవాలయాలు శ్రీరామ నామ స్మరణతో మారుమోగిపోయాయి.బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండల కేంద్రమైన తుగ్గలి లో గల శ్రీ సీతారామ దేవాలయం నందు సీతారామ లక్ష్మణ మరియు ఆంజనేయ స్వామి కు పూల హారాలతో అలంకరించి ప్రత్యేక పూజలను పురోహితులు నిర్వహించారు.బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గ్రామ ప్రజలు రామునికి పంచామృత అభిషేకం,అష్టోత్తరం మరియు 108 సార్లు శ్రీరామ నామంతో హోమాలను నిర్వహించారు. అనంతరం పూజాకు విచ్చేసిన భక్తుల కొరకు తుగ్గలి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అనంతరం సాయంకాలం గ్రామ ప్రజల దర్శనార్థం సీతారాముల ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.అదేవిధంగా మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామం నందు శ్రీ విరుపాక్షేశ్వర భజన మండలి గౌరవాధ్యక్షులు ఉమామహేశ్వర మరియు భజన మండలి సభ్యులు,గ్రామ పెద్దలు,ఆలయ ధర్మకర్త మండలి గ్రామ సర్వజనులు విశ్వహిందూ పరిషత్ సభ్యులు గాజుల గిడ్డయ్య అయోధ్య శ్రీ రామచంద్ర మూర్తి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వాల్మీకి రచించిన రామాయణాన్ని పఠించారు.అనంతరం అన్న తీర్థ ప్రసాదములు వితరణ చేశారు.గ్రామ శోభాయాత్ర గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ పోలీసు

# కమాండో పోటీలు ప్రారంభం

**విశాఖపట్నం** 14వ అల్ ఇండియా పోలీస్ కమాండో కాంపిటీషన్ ఏఐపీసీసీ- 2024 పోటీలు విశాఖ గ్రేహౌండ్స్ శిక్షణా కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విశాఖ సిటీ పోలీస్ కమిషనర్, అడిషనల్ డిజిపి ఏ.రవి శంకర్ అయ్యనార్ హాజరై పోటీలను ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందన్నారు. తన కెరియర్ను గ్రేహౌండ్స్ విభాగంలో అసాల్ట్ కమాండర్ ప్రారంభించానని, ఈ క్రీడల్లో రాష్ట్ర స్థాయి జట్లతో పాటు పారమిలటరీ దళాలు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు గ్రేహౌండ్స్ విభాగం ఆతిధ్యం ఇస్తుందన్నారు. ఇది ప్రపంచంలో అత్యుత్తమయిన కమెండో పోటీలని, అన్ని జట్లు తమ విభాగాలలోని ఉత్తమ కమెండోలను ఈ పోటీలకు ఎంపిక చేశారన్నారు. అనంతరం గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీపీ రాజీవ్ కుమార్ మీనా మాట్లాడుతూ.. 14వ అల్ ఇండియా పోలీస్ కమాండో కాంపిటీషన్ 2024 పోటీలను ఆంధ్ర రాష్ట్రం విభజన తర్వాత తొలిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున గ్రేహౌండ్స్ విభాగం అతిథ్యం ఇస్తుందని తెలిపారు. 30వ తేదిన జరిగే ముగింపు వేడుకలకు వేడుకకు ఏపీ డీజీపీ కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్ రెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు. 13వ ఆలిండియా పోలీస్ కమాండో కాంపిటీషన్స్ పోటీలు మనేసర్ లో జరిగాయని దానికి ఎన్ఎస్జి అతిథ్యం ఇవ్వగా కోవిడ్ కారణంగా 11, 12వ ఏఐపీసీసీ రద్దు చేయబడ్డాయని తెలిపారు. ఈ పోటిలకు జాతీయ స్థాయి లో 23 జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని , అందులో 16 రాష్ట్ర స్థాయిలో ఆంధ్రప్రదేశ్, గుజరాత్ , హర్యానా , తమిళనాడు , కర్ణాటక , తెలంగాణా , కేరళ , మహారాష్ట్ర , రాజస్థాన్, ఒరిస్సా , ఉత్తరాఖండ్, జార్కండ్, పంజాబ్, జమ్మూ కాశ్మీర్, మధ్యప్రదేశ్, బీహార్ జట్లు కాగా 7 కేంద్ర పోలీసు సంస్థల ఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్, సిఐఎస్ఎఫ్, ఐటిబిటి , ఎస్ఎస్బి, అస్సాం రైఫిల్స్ జట్లు పాల్గొంటున్నాయి. సుమారు 750-800 సభ్యులు ఈ పోటిలలో పాల్గొంటారని, రక్షణ, సౌకర్యం, భద్రత, పరిశుభ్రత దష్ట్యా ఉన్నత స్థాయి జాగ్రత్తలు తీసుకోబడ్డాయన్నారు. ఈ పోటిలలో అన్ని జట్లు 5 దశలలో నేవిగేషన్ , స్కిల్ టెస్ట్ , ప్లానింగ్ అండ్ ప్రెజెంటేషన్, ఫిజికల్, ఫైరింగ్లలో పాల్గొంటాయని అల్ ఇండియా స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డుకు చెందిన 50 మంది సభ్యుల బృందం విజేతలను నిర్ణయిస్తుందని తెలిపారు.

# పోలీసులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలి

**– జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర రావు**

**జగిత్యాల** అన్ని స్థాయిలకు చెందిన పోలీసులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా సమర్ధవంతమైన సేవలందించవచ్చని జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర రావు తెలిపారు. జిల్లా సాయుధ ధళా పోలీసులకు వార్షిక మొబిలైజేషన్ ను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో జిల్లా అదనపు ఎస్పీ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఏఆర్ విభాగం యొక్క పాత్ర చాలా కీలకమని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పరోక్షంగా, ప్రత్యక్షంగా ఆర్మడ్ రిజర్వ్ పోలీసులు ఎంతగానో కృషి చేస్తున్నారని తెలియజేశారు.జిల్లాలో వివిధ రకాల విధులను నిర్వర్తిస్తూ, సంవత్సరంలో ఒకసారి అందరూ కలిసి అట్టి విదులలో తమ అనుభవాలను పంచుకుంటూ క్రమశిక్షణతో ముందుకెళ్లడానికి ఈ మొబలైజేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వార్షిక మొబిలైజేషన్ ను ప్రతి సంవత్సరం కు ఒకసారి జిల్లా సాయుధ దళ పోలీసులకు నిర్వహిచడం జరుగుతుందని. ఈ యొక్క వార్షిక మొబిలైజేషన్ లో వారి యొక్క విధుల గురించి రెండు వారాల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,ఇందులో శరీర ధారుడ్యం, చురుకుదనం ఉండుటకు, నేటి సమాజంలో జరుగుతున్న అనేక రకాల నేరాలను నియంత్రించడానికి, విధులలో అప్రమత్తతకై ఆయుధాల పరిజ్ఞానము, పెరేడ్ శిక్షణ, యోగ, వ్యాయామం మరియు ఫైరింగ్ లాంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ మొబిలైజేషన్ సరైన విధంగా ఉపయోగించుకొవాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏఆర్) భీమ్ రావు, ఆర్ఐ లు జానీమియా, వేణు,ఆర్ ఎస్సై లు , సాయుధ ధళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కాపు సమస్యలపై హామీ ఇచ్చిన పార్టీకే కాపుల మద్దతు

**కొత్తపేట** కాపులకు బీసీ రిజర్వేషన్లు తదితర సమస్యలపై స్పష్టమైన హామీ ఇచ్చిన పార్టీకే వచ్చే ఎన్నికల్లో కాపుల మద్దతు ఉంటుందని, ఈనెల 28వ తేదీన విశాఖపట్నంలో జరిగే జేఏసీ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని కాపు జేఏసీ రాష్ట్ర నాయకులు ప్రకటించారు. కోనసీమ ముఖద్వారం రావులపాలెం కాపు కళ్యాణ మండపంలో కాపు జేఏసీ రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం జేఏసీ నాయకుడు ఆకుల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వివిధ జిల్లాల కాపు నాయకులు పాల్గొని చర్చించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కాపు జేఏసీ ఏ పార్టీకి వ్యతిరేకం కాదు, అనుకూలం కాదని కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల సంక్షేమమే జేఏసీ లక్ష్యం అని స్పష్టం చేసారు.గతంలో ముద్రగడ పద్మనాభం సారధ్యంలో ఉద్యమం చేసి సాధించుకున్న ఫలాలు నేడు కాపు కులాలకు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. బడ్జెట్ లో రూ. 2వేల కోట్ల కేటాయింపు, ఐదు శాతం ఈ.డబ్ల్యూ.సి రిజర్వేషన్ ఫలాలు అందడం లేదన్నారు. కాపులకు బీసీ రిజర్వేషన్లు అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనిది అని పార్లమెంటు సాక్షిగా కేంద్రం చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడం బాధాకరం అన్నారు. జిల్లాల పునర్విభజనలో జిల్లాలకు కాపు నేతల పేరు ఒకటి కూడా పెట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం చూపించారన్నారు. దీనిపై వైసీపీ ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేసారు. స్వాతంత్ర్యం రాక ముందు కాపులు అనుభవించిన బీసీ రిజర్వేషన్లు నేడు అందకపోవడంపై కాపు సామాజిక వర్గం తీవ్ర ఆవేదనలో ఉందని దీనిపై అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి సారించి ఎన్నికల మేనిఫెస్టోల్లో ఆ మేరకు హామీ ఇస్తేనే కాపుల మద్దతు ఉంటుందని స్పష్టం చేసారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి పార్టీ కాపులకు 60 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేసారు. విశాఖపట్నంలో ఈనెల 28వ తేదీన జరిగే జేఏసీ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు.

# అవగాహన లేని కొణతాల

**అనకాపల్లి** ఏ రోజు విశాఖ ,రైల్వే జోన్ గురించి గానీ, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాలపై స్పందించని కొణతాల రామకృష్ణ నాలుగున్నర ఏళ్ల తర్వాత కనీసం అవగాహన లేకుండా వైసీపీ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదంటూ మాట్లాడడం తనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని ఎంపీ సత్యవతి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎంపీ సత్యవతి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను పార్లమెంట్లో అనేకసార్లు విశాఖ రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ గురించి ప్రస్తావించి రైల్వే జోన్ ని సాధించుకోవడం జరిగిందన్నారు. విశాఖ రైల్వే జోన్ కి డి. పి. ఆర్ సిద్ధమైందని ఈ విషయం కూడా తెలియని కనీసం అవగాహన లేకుండా అవ్వకులు చవాకులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికే రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించి ముడసరి లోవలో 52 ఎకరాల స్థలం కూడా కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. ఏరోజైనా విశాఖ రైల్వే జోన్, ప్రస్తావని గాని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని చంద్రబాబు గాని పవన్ కళ్యాణ్ గాని కొణతాల రామకృష్ణ గాని దేశ ప్రధానమంత్రి మోడీని కలిసి లేఖలు ఇచ్చారని ప్రశ్నించారు.

ఇటువంటి లాభాల బాటలో ప్రయాణిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాన్ని కేంద్రం నిలుపుదల చేసిన విషయం కూడా తెలియని వ్యక్తులు ఈరోజు ఉత్తరాంధ్ర అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

## రామాలయంలో

# హోమం కార్యక్రమం

**కోరుట్ల** అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలోని రామాలయంలో కోరుట్ల మండల పరిషత్ అధ్యక్షులు తోట నారాయణ దంపతులు రాములవారికి అభిషేకం హోమం నిర్వహించారు..ఈ సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షులు తోట నారాయణ టెంకాయ కొట్టి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శారద లింగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ధ్యాగ గంగాధర్, శంకు నరేందర్, ఆకుల గంగాధర్, విట్టల రవీందర్ రెడ్డి ,సిరిపురం గంగారం, భక్తులు, గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## 20వేల నాణాలతో 10అడుగుల పొడవుతో

# అయోధ్య రామ మందిరం

**సిద్దిపేట** రామ నామమే ప్రాణమని నమ్మిన రామ భక్తుడు వినూతన ఆలోచనతో అయోధ్య మందిరాన్ని 20వేల నానాలను ఉపయోగించి 10అడుగుల పొడవు 8అడుగుల వెడల్పుతో అత్య అద్భుతంగా అయోధ్య రామ మందిరాన్ని 3రోజులు శ్రమించి భక్తితో చిత్రించి ఆదివారం నాడు రామకోటి కార్యాలయంలో పూజలు జరిపి ఆవిష్కరించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోట్లాది హిందువుల కళ నెరవేరుతున్న శుభ సందర్భంగా ఆ రామ మందిరాన్ని చిత్రించానన్నాడు. గత 25సంవత్సరాల రామ నామమే ప్రాణమని రామ నామాన్ని లిఖిస్తున్న మా రామకోటి భక్తులకు అంకితమన్నాడు. ఇందులో అన్ని రకాల నానాలను ఉపయోగించి చిత్రించానన్నాడు.భక్తుల సందర్శనార్థం 2రోజులు రామకోటి కార్యాలయంలో ఉంచతామన్నారు. రామ భక్తులు వచ్చి సందర్శించ వచ్చు అన్నాడు.

# అద్భుతమైన ఘట్టం వీక్షించాం..

**– బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి**

**శ్రీశైలం** అయోధ్య బాలరాముడు విగ్రహం ప్రాణ ప్రతిష్ట వీక్షణ అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి మీడియా తో మాట్లాడుతూ అయోధ్య స్వయం గా వెళ్ళలేక పోయినా దేశం ప్రజలందరూ టీవీ మాధ్యమం గా వీక్షించారు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమం కోసం ఎంతో నిష్టగా ఉన్నారన్నారు ఈ పుణ్యఫలం దేశం లోని 144కోట్లమందికి దక్కాలని సంకల్పించారని అన్నారు ఈరోజు మల్లిఖార్జున స్వామి ని దర్శనం చేసుకున్న అనంతరం ఈ ప్రాంగణంలో అయోధ్య బాలరాముడు ప్రాణ ప్రతిష్ట వీక్షణ చేయడం భగవంతుని ఆశీస్సులు గా భావిస్తున్నానని అన్నారు.

## అయోధ్య రామ మందిరంలో

# బలరామ ప్రాణ ప్రతిష్ట

**నంద్యాలలో సుమారు పది దేవాలయాల్లో జైశ్రీరామ్ జైశ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగించిన భారతీయ జనతా పార్టీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు**

**నంద్యాల** అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నంద్యాల పట్టణంలో జై శ్రీరామ్ జై శ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగించిన భారతీయ జనతా పార్టీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు సుమారు 10 దేవాలయాల్లో జై శ్రీరామ్ జై శ్రీరామ్ నినాదాలతో సందర్శించడం జరిగింది. నంద్యాల టౌన్ లోని ఆంజనేయ స్వామి టెంపుల్ భరతమాత టెంపుల్ సాదిక్ నగర్ లో నంద్యాల రూరల్ లోని కొత్తపల్లె గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో సందర్శించుతూ జై శ్రీరామ్ అంటూ అయోధ్య రాముల వారి క్యాలెండర్ భక్తాతులకు జై శ్రీరామ్ అంటూ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా బాలాజీ కాంప్లెక్స్ లోని బాలాజీ కళ్యాణ మండపంలో అయోధ్య రాముల వారి ప్రాణ ప్రతిష్ట ఎల్ఈడి స్క్రీన్ లో రాముల వారి ప్రతిష్ట వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు కసెట్టి కృష్ణమూర్తి గారు నంద్యాల పట్టణ అధ్యక్షుడు కసెట్టి చంద్ర శివ సాయి కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## అన్నమాచార్య కళామందిరంలో

## "అన్నమయ్య సంకీర్తనల అఖండ మహాయజ్ఞం" ప్రారంభం

**తిరుపతి** తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో అన్నమయ్య సంకీర్తనల అఖండ మహాయజ్ఞం కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రారంభం సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా ఉదయం 9 గంటలకు టీటీడీ పరిపాలనా భవనంలో అన్నమయ్య ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించారు. అక్కడినుండి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సంకీర్తనలు ఆలపిస్తూ మేళతాళాల మధ్య ఊరేగింపుగా శ్రీ కోదండరామాలయ మాడ వీధుల గుండా అన్నమాచార్య కళామందిరానికి చేరుకున్నారు. ఉదయం 11 గంటలకు అన్నమయ్య సంకీర్తనల అఖండ మహాయజ్ఞం ప్రారంభమైంది. మంగళవారం ఉదయం 11 గంటల వరకు 24 గంటల పాటు నిరంతరాయంగా కళాకారులు సంకీర్తనలను ఆలపిస్తారు.ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను అలసత్వం లేకుండా సత్వర పరిష్కారం చూపాలి

**తిరుపతి** స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అలసత్వం లేకుండా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించిన గడువు లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు అర్థవంతనీగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమనీలో జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలసి స్పందన గ్రీవెన్స్ అర్జీలను స్వీకరించారు. వీరితో పాటు డి ఆర్ ఓ పెంచల్ కిషోర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కోదండరామిరెడ్డి, కే.పి.శ్రీనివాస్, భవాని శంకర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, స్పందన ఆన్లైన్ నమోదుతో రసీదులు అందించారు.

# వీధి కుక్కల సమస్యను పరిష్కరిస్తాము

**తిరుపతి** తిరుపతి నగరంలోని వీధి కుక్కల సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తున్నామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కమిషనర్ హరిత ఐఏఎస్ అర్జీలను స్వీకరించగా, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పాల్గొన్నారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్ కు 15, స్పందనకు 10 పిర్యాధులు అందగా, వాటిలో ముఖ్యంగా మంచాలవీధి, అనంత వీధుల్లో వీధి కుక్కల సమస్యలు ఎక్కువగా వున్నాయనే పిర్యాధులపై కమిషనర్ స్పందిస్తూ వీధి కుక్కల సమస్యలపై నిరంతరం చర్యలు తీసుకుంట్టున్నామని, ముఖ్యంగా పిర్యాధులు వచ్చిన ఏరియాల్లోని కుక్కలను ప్రత్యేక టీమ్ ద్వారా పట్టుకొని తూకివాకం దగ్గరున్న కుక్కల కేంద్రంలో వాటికి వ్యాక్సిన్లు వేయించడం, పునరుత్పత్తి కాకుండా ఆపరేషన్లు చేయించడం చేస్తున్నామని, కేంద్ర న్యాయ మార్గదర్శకాలు మేరకు వాటిని తిరిగి వాటి ప్రదేశాల్లో వదలడం జరుగుతున్నదన్నారు. మిగిలిన ముఖ్య పిర్యాధుల్లో పద్మావతి నగర్, కాటన్ మిల్లు ప్రాంతాల్లో కాలువలు, రోడ్లు నిర్మించాలని, పీకే లేఔట్ లో సగం నిర్మాణంలో ఆపేసిన కాలువను పూర్తిచేయాలని, వెంకటరెడ్డి నగర్, న్యూ ఇందిరానగర్ ప్రాంతాల్లో యుడిఎస్ సమస్యను పరిష్కరించాలని, కొత్తపల్లి ప్రాంతంలో కాలువలు, రోడ్లు, లైట్లు ఏర్పాటు చేయాలని, కాగితాల సందులో కాలువను సరిగా శుభ్రపరచడం లేదని అదేవిధంగా కొన్ని ఏరియాల్లో డ్రైనేజి సమస్యలపై వచ్చిన పిర్యాధులపై కమిషనర్ స్పందిస్తూ పిర్యాధులను త్వరగా పరిశీలించి పరిష్కరిస్తామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, డిఈలు, సూపర్డెంట్లు, ఆర్.ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న 20 మంది అరెస్ట్

**మదనపల్లి** మదనపల్లి మండలం కొత్తపల్లి హంద్రీనీవా కాలువ సమీపంలో జూదం ఆడుతూ పరారైన నిందితులను వారి ద్విచక్ర వాహనాల నెంబర్లు ఆధారంగా గుర్తించి 20 మందిని అరెస్టు చేసినట్లు మదనపల్లి డి.ఎస్.పి కేశప్ప తెలిపారు. సోమవారం తాలూకా పోలీస్ స్టేషన్ లో నిందితుల అరెస్టు వివరాలను వెల్లడించారు.

డిఎస్పీ మాట్లాడుతూ.. మదనపల్లి హంద్రీనీవాకాలు వద్ద పెద్ద ఎత్తున జూదం ఆడుతున్నట్లు తాలుక సీఐ ఎన్ శేఖర్ కు సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించగా వాహణాలు వదిలేసి జూదరులు పరారైయ్యారని చెప్పారు. వాహనాలను సీజ్ చేసి వాటి ఆధారంగా నిందితులను గుర్తించి రూ 80400 నగదు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. తాలూకా సీఐ శేఖర్, ఎస్ఐలు సుధాకర్, రవికుమార్లను అభినందించారు

# ఓదెల ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



**పెద్దపల్లి** పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సోమవారం నాడు ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కు ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ వేద వాయిద్యాలతో, పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారి ప్రతిమను బహూకరించి స్వామి వారి ప్రసాదాన్ని అందించారు. తరువాత ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దేవస్థాన అభివృధి తన వంతు సహాయ సహకారాలు అందించి అభివృధికి తోడ్పడతానని ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ స్వామి వారిని వేడుకున్నానని తెలిపారు.

# అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి

**- అంగన్వాడీల పైన ఎస్మా చట్టం ఎత్తివేసి అంగన్వాడీలకు న్యాయం చేయాలి**

**- రాజకీయ పార్టీల డిమాండ్**




**బద్వేలు** బద్వేల్ సిపిఎం కార్యాలయంలో సోమవారం రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో అంగన్వాడీల అక్రమ అరెస్టుకు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది, అనంతరం ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు షేక్, జహంగీర్ భాష , సిపిఐ పార్టీ బద్వేల్ పట్టణ కార్యదర్శి పెద్దల్లపల్లి బాలు ,సిపిఎం పార్టీ బద్వేల్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పఠాన్ చాంద్ బాషా ,కాంగ్రెస్ పార్టీ బద్వేల్ ముస్లిం,మైనార్టీ అధ్యక్షులు సయ్యద్,సయ్యద్ షా లు ,మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించి కనీస వేతనలు ఇవ్వాలని 42 రోజులుగా శాంతియుత పద్ధతిలో సమ్మె చేపట్టారు అప్పటికే పరిష్కారం చేయకపోతే అన్ని జిల్లాలలో నిరవధిక రిలే దీక్షలు చేపట్టారు విజయవాడలో ఆరు రోజులుగా ఆమరణ నిరాహార దీక్షలకు దీక్షలు చేపట్టారు నిన్న వారికి సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పిలుపునిచ్చి చలో విజయవాడకు బయలుదేరుతున్న అంగన్వాడి నాయకత్వాన్ని కార్యకర్తలను అక్రమంగా అర్ధరాత్రి 12 వరకు పోలీస్ స్టేషన్లో పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు తమ గోడు విన్నవించుకోవడానికి వస్తున్న నాయకత్వాన్ని అత్యంత దుర్మార్గంగా అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు ప్రభుత్వం పంతాలకు పోకుండా అంగన్వాడీల న్యాయమైనటువంటి డిమాండ్ల పరిష్కారానికి తర్వాత చూపాలని సూచించారు అంగన్వాడీలు అడుగుతున్నది నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయమని పోరాడితే వారిపైన ఇంత నిర్బంధం సరికాదన్నారు తక్షణమే అరెస్టు చేసిన అంగన్వాడీ లకు వారి నాయకత్వాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలు కలుపుకొని ,ప్రజా సంఘాలు ,అభ్యుదయవాదులు,మేధావులు,కళాకారులను,కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు, ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యుడు గిలక రాజు, ఆటో యూనియన్ కార్యదర్శి ఇరగ దిండ్ల ,రమణయ్య ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్.సత్తార్ పాల్గొన్నారు

# 1444 మంది అంగన్వాడీ కార్యకర్తలపై వేటు..

**- పార్వతీపురం మన్యం జిల్లాలో అంగన్వాడీలు తొలగింపు**

**పార్వతీపురం** మన్యం జిల్లాలో పనిచేస్తున్న 1444 మంది అంగన్వాడీ కార్యకర్తలు, 931 ఆయాలను తొలగిస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఇప్పటికే అనేక రోజులుగా వేచి చూడటం జరిగిందని అన్నారు. సోమవారం తొలగింపు ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈనెల 25న కొత్త నోటిఫికేషన్ విడుదల చేసి కొత్త నియామకాలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక

**- జిల్లా అధ్యక్షులుగా దాసరి అనంతరామారావు**

**నెల్లూరు** ఏసీ సుబ్బారెడ్డి వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక చేయబడింది. అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం నెల్లూరు నగరంలోని స్థానిక తిరుపతి నాయుడు కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కనకట్ల రఘురాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించి, వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అందులో భాగంగానే అసోసియేషన్ అధ్యక్షులుగా దాసరి అనంత రామారావు, కార్యదర్శిగా గుర్రం వెంకట సురేంద్రబాబు, కోశాధికారిగా అరిగల సాయి మరియు ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శి, కార్య నిర్వహణ కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎంపిక కాబడిన జిల్లా అధ్యక్షులు దాసరి అనంతరామారావు మాట్లాడుతూ అసోసియేషన్ ఇప్పటివరకు నిర్వహించిన కార్యక్రమాలను అనుసరిస్తూ, నూతన తరహాలో తమ వంతు బాధ్యతగా సేవలందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కిలారి వెంకటస్వామి నాయుడు మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

అలాగే ప్రతి నెల ఆఖరి ఆదివారం అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేక వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. మే నెలలో క్రీడాకారులకు 41 రోజులపాటు ఉచితంగా పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో 2023 సంవత్సరానికి గాను అసోసియేషన్ కు జాతీయస్థాయి అవార్డు లభించిందని తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. 1400 మందికి పైసలకు సభ్యులు కలిగిన ఏసి సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గత కార్యవర్గం కంటే నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైటెక్ ఆక్వా కంపెనీ అధినేత వెంకట రమణారెడ్డి, నిర్మల ఏజెన్సీ అధినేత నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అధికారులు ప్రజాప్రతినిధులు**

# సమన్వయంతో పనిచేయాలి

**- అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**- ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ**

**నాగర్ కర్నూల్** అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి, అచ్చంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సూచించారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా లోని లింగాల మండలం సర్వసభ మావేశం.ఎంపీపీ లింగమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ముఖ్యఅతిథిగా హాజరైన,ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ ,అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేయాలి ముఖ్యంగా మండలస్థాయి అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిస్తున్న... రానున్న రోజుల్లో వేసవికాలంలో ఏ గ్రామంలో కూడా నీటి ఎద్దడి లేకుండా చూడాలనిసంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. సందర్భంగా వ్యవసాయ అధికారి నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ వేరుశలుగా వరి 9500 ఎకరాలు సాగు చేశారని. ప్రతి ఒక్కరికి రైతుబంధు అందే విధంగా చూస్తున్నమని.అన్నారు. పీఎం కిసాన్ అందరికీ అందుతుంది. రైతులకు సంబంధించి వ్యవసాయం గురించి రైతు వేదికలలో అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ సమస్య పైన ప్రత్యేకదృష్టి సారించాలని . కరెంటు పోయిన వెంటనే విద్యుత్ అధికారులు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని ఉంటున్నారని ఆ సమయంలో ఎవరైనా రైతులు ఫోన్ చేస్తే సమాధానం చెప్పడం లేదని , ఎనీ టైం ఫోన్ ఆన్ లో ఉండాలని ఏ ఈ అప్పలనాయుడుకు ఎమ్మెల్యే ఆదేశించారు. కొత్తచెరువు తండా సర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ గ్రామంలో అక్కడక్కడ బిసిరి భగీరథ పైప్ లైన్లు లీకేజ్ అవుతున్నాయని వాటిని సరి చేయాలని సూచించారు.స్పందించిన ఏ ఈ బలరాం నాయక్ వెంటనే రిపేరు చేసి బాగు చేస్తామని తెలిపారు. మండల విద్యాధికారి చంద్రుడు మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలో పర్యవేక్షణ చేస్తూ విద్యార్థులకు బోధన మరియుమధ్యాహ్న భోజనం పాఠశాలలో విద్యార్థులు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయికి క్రీడలలో ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక తరగతులునిర్వహించి 100 శాతం ఉత్తీర్ణత అయ్యేవిధంగా చూస్తున్నవని తెలిపారు. నిజాలు పట్టడంలో 14 పోస్టులు ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు ఉన్నాయా అని తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పదిపాఠశాలలు ఎంపిక కావడం జరిగింది. అట్టి భవనాలు పనులు జరుగుతున్నాయని తెలిపారు. స్ట్రెంత్ ఎక్కువగా ఉన్న దగ్గర టాయిలెట్స్ డ్రింకింగ్ వాటర్ ఉండే విధంగా చూసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఉన్నత పాఠశాలల్లో టాయిలెట్స్ పరిశుభ్రం చేసేవాళ్లు లేరనీ వారిని నిర్మించే విధంగా చూడాలని ఎంఈఓ ఎమ్మెల్యే ను కోరారు. అచ్చంపేటలో నడుస్తున్న, అంబటీపల్లి బిసి రెసిడెన్షియల్ స్కూలు లింగాల మండలానికి మార్చేవిధంగా చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అప్పాయిపల్లి లో సైడ్ డ్రెస్ నిర్మించకుండా నిధులు స్వాహా చేశారని పంచాయతీరాజ్ ఏ ఈ శ్రీనివాసులు పై ఎమ్మెల్యే ఎమ్మెల్యే మండి పడ్డారు. అట్టి వివరాలు నాకుతెలియజేయాలని ఎంపీడీవోకు ఆదేశించారు. అదేవిధంగా దారరామ్ గ్రామంలో ఆర్డిటి నిర్మించిన ఇండ్ల స్థలాలకు తాసిల్దార్ కు తెలియకుండా తాసిల్దార్ సంతకం పోర్జరి చేశారని. వారిపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కుఎమ్మెల్యే ఆదేశించారు. అదేవిధంగా రాయవరం గ్రామంలో గత ప్రభుత్వం పంపిణీ చేసిన పోడు భూముల పట్టాల విషయంలో భూమి లేకుండా కూడా పట్టాలు ఇచ్చారని వారితో అట్టి భూపట్టాలా రిటర్న్ తీసుకోవాలనిలేకుంటే వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తాసిల్దార్ కు కోరారు. లింగాల మండలం లో వెటర్నరీ పాలిటెక్నిక్ వైద్యశాల నిర్మించేందుకు ప్రభుత్వ భూమి 100 ఎకరాలు చూడాలని తాసిల్దార్ కోరారు. అధికారులందరూప్రజాపతులతో స్నేహ బవంగా మెలగాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీపీ కే లింగమ్మ. వైస్ ఎంపిపి నారాయణ గౌడ్. ఎంపిడివో గీతాంజలి. డి ఈ హేమలత. పి ఎ సి ఎస్ ఛైర్మన్ హన్మత్ రెడ్డి. తోపాట వివిధ శాఖఅధికారులు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# కొమురవెళ్లి బ్రహ్మోత్సవాలలో తప్పిన ప్రమాదం

**సిద్దిపేట** కొమురవెళ్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రమాదం తప్పింది. ఆలయ తోటబావి వద్ద నిర్వహించిన చిన్నపట్నం,అగ్ని గుండాల వద్దకు స్వామి వారిని పట్నంపైకి తీసుకువచ్చే క్రమంలో ఒక్కసారిగా తోపులాటచోటు చేసుకుంది. తోపులాటలో భక్తులు కిందపడిపోయారు. పోలీసులు .అప్రమత్తమై భక్తులను పక్కకి లాగేసారు. భక్తులు స్వల్ప గాయాలతో బయటప్డారు. ఆలయ అధికారుల,పాలకమండలి సభ్యులు ఏర్పాట్లు సరిగ్గాచేయలేదని భక్తులు మండిపడ్డారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల** ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.. సోమవారం జిల్లా లోని ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా విప్ దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న వేద పారాయణ వేద హవన కార్యక్రమంలో భాగంగా 4 రోజు నిర్వహించిన పూజ,హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆనంతరం స్థానిక హనుమాన్ దేవాలయం వద్ద శ్రీ రాజ రాజేశ్వర భజన మండలి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనేమానసిక ప్రశాంతత ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగన బట్ల దినేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింహరజు ప్రసాద్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడువేముల రాజేష్, సుముక్,ఎన్ఎస్యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రవణ్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# చుక్క గంగారెడ్డి కి "సేవారత్న" నేషనల్ అవార్డ్

**- ఉద్యమ కారుడి సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమి**

**జగిత్యాల** జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్, హక్కుల సాధన పోరాట యోధుడు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి "సేవారత్న" నేషనల్ అవార్డ్ - 2024 కుఎంపికయ్యారు.ఈ ఉద్యమ కారుడి సేవలను, ఉద్యమాలను, వాటి ఫలితాలను బహుజన సాహిత్య అకాడమి నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా గుర్తించి, ఎంపిక పత్రాన్ని జారీ చేసింది. ఆదివారం సాయంత్రం హైదరబాద్ లోని జాతీయ కార్యాలయంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో అవార్డ్ సెలక్షన్ కమిటీ నేషనల్ ఛైర్మన్ అయిన బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా "సేవారత్న" నేషనల్అవార్డ్ కు ఎంపికైన పత్రాన్ని చుక్క గంగారెడ్డి కి అందజేసి, అభినందించారు. ఫిబ్రవరి 11న ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా "సేవా రత్న నేషనల్అవార్డ్" ను చుక్క గంగారెడ్డి కి అందజేయనున్నట్లు నల్లా రాధాకృష్ణ ఒక ప్రకటనలో వెల్లడించారు. అవార్డ్ సెలక్షన్ కమిటీ మెంబర్ తాల్లపెల్లి సురేందర్ తో పాటు తెలంగాణ రాష్ట్ర కమిటీ సూచనలతో చుక్క గంగారెడ్డిఉద్యమ సేవలను, వాటి ఫలితాలను పరిశీలించిన అనంతరం అవార్డ్ కు ఎంపిక చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సౌత్ ఇండియా లోని ఆరు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక,పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరు అవుతారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తో పాటుతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం. గౌతమ్, రాష్ట్ర కో - ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రజా వాణీ



**జగిత్యాల** ప్రజలసమస్యలు పరిశీలించి పరిష్కరించడానికి ప్రజా వాణీ కార్యక్రమం ఏర్పాటు చేయబడిందని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. సోమవారం రోజున ఐడీవోసీ లోని సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి, వాటిని పరిశీలించి పరిష్కరించడానికి సంభందిత శాఖల అధికారులకు అందజేశారు. భూ సంబంధం, వ్యకిగత సమస్యలపై అర్జీలు రావడం జరిగాయని, ఈ ప్రజావాణి లో 11 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, ఆర్డీఓ లు నరసింహ మూర్తి, రాజేశ్వర్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, జడ్పీ సీఈఓ రఘువరన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతు రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వ్యూహం సినిమా విడుదలకు మరోసారి హైకోర్టు బ్రేక్

**హైదరాబాద్** రామ్ గోపాల్ వర్మ రూపోందించిన వ్యూహం సినిమా విడుదల కు తెలంగాణ హైకోర్టు బ్రేక్ వేసింది. సినిమా సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ రద్దు చేయాలనీ నారా లోకేష్ పిటిషన్ హైకోర్టు తీర్పు నిచ్చింది. సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ను నిలుపుదల చేస్తూ, మూడు వారాల్లో మళ్ళీ రివ్యూ చేసి రీపోర్ట్ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది.

# కుత్బుల్లాపూర్‌లో రాముడి పూజలు

**హైదరాబాద్** కుత్బుల్లాపూర్ అయోధ్య శ్రీరామ జన్మభూమి భవ్య మందిరంలో శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా, కుత్బుల్లాపూర్ వాడవాడలో శ్రీరాముని విగ్రహాలకు పూజలు అన్నదాన కార్యక్రమాలు జరిపించారు. జగద్గిరిగుట్ట బస్టాండులో ఎల్ఈడి లో రాముని యొక్క చరిత్ర చూపెడుతూ పెద్ద ఎత్తున భక్తులు పూజలు నిర్వహించారు. భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. హోమములు నిర్వహించారు, శ్రీరాములవారు సీతాదేవి లక్ష్మణుడు హనుమాన్ వేషాధనలో వేసి భక్తులను ఆనందింపజేశారు పాటలలో మునిగితేలారు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని డాన్స్ లేస్తూ భక్తి పరవశంలో మునిగిపోయారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాల ఆపలేరు

**బేతంచర్ల** అక్రమ అరెస్టులతో అంగన్వాడీలు చేస్తున్న ఉద్యమాన్ని ఆపలేరని సి.ఐ.టి.యు నాయకులు ఎల్లయ్య, వై.బి వెంకటేశ్వర్లు అన్నారు. బేతంచర్ల పట్టణంలోని పాత బస్టాండ్ లో సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్లతో తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, నెలకు 26 వేల రూపాయల కనీస వేతనము ఇవ్వాలని కోరుతూ ధర్నా చేస్తుంటే వారిని అక్రమంగా అరెస్టు చేయడం ఏమైనా చర్యాని, చలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా విజయవాడకు వెళ్లే అంగనవాడిలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడం సబబు కాదని రాబోయే ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెపుతామని వారు ఈ సందర్భంగా తెలిపారు. జోన్లో తమ జీతాలు పెంచడం చూస్తాం, చేస్తాం అని మాటలు చెబుతూ అంగన్వాడీలను మోసం చేయొద్దని తక్షణమే వాళ్ళ జీతాలను ప్రకటించి వారికి అండగా నిలబడాల్సింది పోయి ధర్నా చేస్తున్నారని ఉద్యోగం నుంచి తొలగిస్తాము అని బెదిరింపులు చేస్తున్నా ముఖ్యమంత్రికి ఇది పిరికిపంద చర్య అని వారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకులు మధు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఆర్టీసీ బస్సులు దగ్ధం

**హైదరాబాద్** హైదరాబాద్‌లో రెండు ఆర్టీసీ బస్సులు అగ్నికి అహుతయ్యాయి. దిల్‌సుఖ్‌నగర్ ఆర్టీసీ డిపోలో ఇవాళ తెల్లవారు జామున అగ్ని ప్రమాదంచోటు చేసుకుంది. రెండు బస్సులకు నిప్పంటుకుని పూర్తిగా కాలిపోగా, మరో బస్సు కూడా పాక్షికంగా దగ్ధమైందని ఆర్టీసీ అధికారులు తెలిపారు.ఒక్కసారిగా రెండు బస్సులకు నిప్పు అంటుకోవడంతో సిబ్బంది అలర్ట్ అయ్యారు. ఇక, బస్సులకు మంటలు అంటుకున్న నేపథ్యంలో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఇక, సమయానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అయితే, అగ్ని ప్రమాదానికి కారాణాలేంటనేది ఇప్పటి వరకు తెలియరాలేదు. ప్రమాద సమయంలో డిపోలో చాలా బస్సులు పార్కింగ్ చేసి ఉన్నాయి. అయితే, అగ్నిమాపక సిబ్బంది వెంటనే మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది అని డిపో అధికారులు తెలిపారు.

# షర్మిల చూసుకుని మాట్లాడాలి

**విజయవాడ** ఏపీలో అభివృద్ధి, వైసీపీ ప్రభుత్వ పాలన గురించి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన విమర్శలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి. వైఎస్ షర్మిల పక్క రాష్ట్రం నుంచి ఏపీ రాష్ట్రానికి వచ్చింది ఈరోజేనని, రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందో లేదో ఒకసారి చూసి మాట్లాడాలని హితవు పలికారాయన. అభివృద్ధి అంటే రోడ్లు వేసి, బిల్డింగ్ లు కట్టడం కాదని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని ఆయన తేల్చి చెప్పారు. పేదలకు ఏ ఇబ్బందులు లేకుండా చేయడానికి ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశామో మీరు వస్తే చూపిస్తాం కూడా అని షర్మిలను ఉద్దేశించి వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. 2014 నుంచి 19వరకు అభివృద్ధి చేయకుండా రాష్ట్రాన్ని ఏ విధంగా దోచుకున్నారో చంద్రబాబును అడగాలని షర్మిలకు సూచించారు వైవీ సుబ్బారెడ్డి.

# రెండు కేసుల్లో 10ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**- ఇద్దరి అరెస్టు**

**- గొడ్డళ్లు, రంపాలతో అడవుల్లోకి చొరబడుతున్న 18మంది అరెస్టు**

**అన్నమయ్య** అన్నమయ్య జిల్లాలో జరిగిన రెండు సంఘటనల్లో 10ఎర్రచందనం దుంగలను, కారు స్వాధీనం చేసుకుని ఇద్దరు స్మగ్లర్లు, గొడ్డళ్లు, రంపాలతో అడవుల్లోకి చొరబడుతున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన 18మందిని ఆదివారం టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. కర్నూలు రేంజి డీఐజీ ఉత్తర్వుల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పి. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబుకు చెందిన అన్నమయ్య జిల్లా రాజంపేట ఆర్ఐ చిరంజీవి, ఆర్ఎస్ఐ మురళీధర్ రెడ్డి టీమ్ స్మగ్లింగ్ ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుని వెళ్లారు. సుండుపల్లి మండలం సానిపాయ రేంజ్ లో కుడుమాండ్లపల్లి రోడ్డు పక్కన అనుమానాస్పదంగా నిలిపి ఉన్నకారును చుట్టుముట్టారు. టాస్క్ ఫోర్సు సిబ్బందిని గమనించిన కొందరు పారిపోగా, ఒకడు పట్టుబడ్డాడు. కారులో ఐదు ఎర్రచందనం దుంగలు కనిపించాయి. దీంతో బెంగుళూరుకు చెందిన సయ్యద్ నౌషద్ (28)ని అరెస్టు చేసి, 5ఎర్రచందనం దుంగలు, హ్యుండయ్ కారును స్వాధీనం చేసుకున్నారు. మరో కేసులో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, విష్ణువర్ధన్ కుమార్ టీమ్ తిరుపతి హెడ్ క్వార్టర్స్ నుంచి బయలుదేరి రోళ్లమడుగు, ఏకాసు కుప్పం వైపు కూంబింగ్ చేసుకుంటూ వెళ్లారు. అన్నమయ్య జిల్లా రాజంపేట రేంజి ఎస్ఆర్ పాళెం సెక్షన్ లోని పుట్టంగి మడుగు వద్ద కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వారిని టాస్క్ ఫోర్సు సిబ్బంది చుట్టుముట్టేయత్నం చేయగా, దుంగలను పడేసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన ఏలుమలై కుప్పుస్వామి (28)ని పట్టుకోగలిగారు.

ఆప్రాంతంలో ఐదు ఎర్రచందనం దుంగలు లభించాయి.మరో సంఘటనలో రైల్వే కోడూరు టాస్క్ ఫోర్సు సబ్ కంట్రోల్ కార్యాలయం నుంచి ఆర్ఐ కృపానంద ఆర్ఎస్ఐలు రాఘవేంద్ర, విశ్వనాథ్ నెల్లూరు జిల్లా కలువాయి మండపం వద్దకు చేరుకుని రాబోలు బావి వద్ద ఫారెస్టు బీటు సిబ్బందితో కలసి కూంబింగ్ చేపట్టారు. రాజుపాలెంబీటు పరిధిలోని వెంకటరామరాజుపేట నుంచి పడమర వైపుకు చేరుకోగా కొంత మంది వ్యక్తులు టెంపోట్రావెలర్ దిగులూ అనుమానాస్పదంగా కనిపించారు. వారిని చుట్టుముట్టగా అడవిలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. వారి వద్ద 7ఇనుప గొడ్డళ్లు, మడతపెట్టిన రంపాలను కొనుగోన్నారు. వీరు అడవిలో ఎర్రచందనం చెట్లను నరికేందుకు వచ్చినట్లు విచారణలో తేలింది. దీంతో 18మందిని అరెస్టు చేసి, టెంపో ట్రావలర్ ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుయిన వారిలో తమిళనాడుకు చెందిన శేఖర్ వెలకాసి(41), దచ్చన వెలకాసి (33), ప్రకాష్ చిన్నపయ్యన్ (43), అశోక్ (33), పొన్నుస్వామి చిన్నపయ్యన్ (43), సంపత్ దచ్చినామూర్తి (19), సుందరేశన్ సూర్యన్ (24), రాజవేల్ సూర్యన్(29), రాజేంద్రన్ చిన్నసామి(39), చిన్నసామిరాజి(64), చంద్రన్ సదయన్ (49), విజయ్ కుమార్ (43), మురుగన్ పొన్నుసామి (44), విజయకుమార్ ముత్తు (33), రామర్ చిన్నపయ్యన్(39), సౌందర్ మణి (21), కుప్పుసామి అప్పసామి (39), నెల్లూరు టౌన్ కు చెందిన నక్కన మహేష్ రెడ్డి ఉన్నారు ఈ కేసులను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషనులో నమోదు చేసి, ఎస్ఐ సీహెచ్ రఫీ దర్యాప్తు చేస్తున్నారు. పారిపోయిన వారి కోసం స్పెషల్ టీమ్ లు కూంబింగ్ కొనసాగిస్తున్నట్లు డీఎస్పీ మురళీధర్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ

దాన్ని ఎంపిక చేసుకుంటామని చెప్పింది. అందుకు తగ్గట్టుగానే ఓటింగ్ నిర్వహించి అరుణ్ యోగిరాజ్ చెక్కిన విగ్రహాన్ని ఎంపిక చేశారు. ఇప్పుడు గర్భ గుడిలో కొలువు తీరింది ఈ విగ్రహమే. పట్టు వస్త్రాలతో, ఆభరణాలతో ధగధగా మెరిసిపోతున్నాడు బాల రాముడు. నుదుటన వజ్రనామం చూపు తిప్పుకోనివ్వడం లేదు. బాల రాముడికి తొలిహారతి ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ ఆ తరవాత సాష్టాంగ నమస్కారం చేశారు. ప్రాణ ప్రతిష్ఠ పూర్తైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 11 రోజుల అనుష్ఠాన దీక్షని విరమించారు. అయోధ్య రాముడు గర్భ గుడిలో కొలువు దీరేంత వరకూ అత్యంత నిష్ఠగా ఉంటానని జనవరి 12వ తేదీన ప్రకటించారు మోదీ. అప్పటి నుంచి అదే నిష్ఠను కొనసాగిస్తున్నారు. ఇవాళ (జనవరి 22) ప్రాణ ప్రతిష్ఠ ముగిసింది. ఆ తరవాత ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై కూర్చున్నారు. ఆ సమయంలోనే తీర్థం తీసుకుని తన కఠిన దీక్షని విరమించారు.

## మన రాముడొచ్చేశాడు

స్పష్టం చేశారు. రాముడు వివాదం కాదని, ఎన్నో ప్రశ్నలకు సమాధానం అని తేల్చి చెప్పారు. ఎన్నో ఏళ్ల పోరాటాలు, బలిదానాల తరవాత ఈ అపురూప ఘట్టం ఆవిష్కృతమైందని చెప్పారు. రాముడు అయోధ్య వీడినప్పుడు ప్రజలు కేవలం 14 ఏళ్ల పాటు మాత్రమే ఆయనకు దూరమయ్యారని, కానీ ఇప్పుడు భారతీయులు వందల ఏళ్ల పాటు రాముడి దూరమైపోయారని అన్నారు.

## గుడిలోకి వెళ్లకుండా రాహుల్ అడ్డగింత

అడ్డుకుందని విమర్శించారు. ఆలయంలోకి ఎవరు వెళ్లాలి? ఎవరు వెళ్లకూడదు? అనేది కూడా దేశ ప్రధాని నరేంద్రమోడీ నిర్ణయిస్తున్నారని రాహుల్ మండిపడ్డారు. కాగా మధ్యాహ్నం 3 గంటల తర్వాతే ఆలయంలోకి అనుమతిస్తామని పోలీసులు రాహుల్‌కి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి రోడ్డుపై కూర్చున్న రాహుల్ వాళ్లతో కలిసి పాటలు పాడుతూ నిరసన వ్యక్తం చేశారు.

అయోధ్య రామందిరం ప్రతిష్ఠాపన నేపథ్యంలో గొడవలు చలరేగే అవకాశం ఉన్నందున దర్శనానికి వెళ్లొద్దని రాహుల్‌గాంధీకి అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చెప్పారు. బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ రోజు రాహుల్ గాంధీ బటద్రవకు వెళ్లకూడదని సూచించారు. దీనివల్ల ఉద్రిక్తతలు చెలరేగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయ్ యాత్ర రూట్ మార్చుకోవాలంటూ కాంగ్రెస్ పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా అస్సాంలోని 17 జిల్లాల మీదుగా భారత్ జోడో న్యాయ్ యాత్ర సాగనుంది. 833 కి.మీ. మేర సాగే ఈ యాత్ర జనవరి 25 వరకు అస్సాంలో కొనసాగనుంది. కాగా ఆదివారం జరిగిన యాత్రలో కూడా రాహుల్‌గాంధీకి చేదు అనుభవం ఎదురైంది. రాహుల్‌గాంధీ బస్సులో సోనిత్‌పూర్ జిల్లా మీదుగా వెళ్తుండగా అక్కడికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. వాళ్లను కలుసుకునేందుకు రాహుల్ కిందకి దిగగా కొంతమంది జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. మోడీ, మోడీ అంటూ కేకలు పెట్టారు. దీంతో భద్రతా దళాల సూచన మేరకు బస్సులోకి వెళ్లిపోయిన రాహుల్‌గాంధీ అక్కడ నుంచి వాళ్లకు ఫ్లయింగ్ కిస్సులు ఇచ్చారు.

## పూలే విగ్రహంపై కవిత వర్సెస్ పొన్నం

ప్రసాద్‌కుమార్‌కు భారత జాగృతి అధ్యక్షురాలు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను కలిసి ఎమ్మెల్సీ కవిత వినతిపత్రం అందజేశారు. జాగృతి ఆధ్వర్యంలో పోరాటం చేసి అసెంబ్లీ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించుకున్నామని, ఇప్పుడు అదే స్ఫూర్తితో పూలే విగ్రహం కోసం ఉద్యమిస్తామని చెప్పారు. ఏప్రిల్ 11న పూలే జయంతి లోపు స్పీకర్, ప్రభుత్వం స్పందించి సానుకూల నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నామని పేర్కొన్నారు. ఏప్రిల్ 11 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారత జాగృతి ఆధ్వర్యంలో ఇతర బీసీ సంఘాల మద్దతుతో వివిధ కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. అసెంబ్లీ ఆవరణలో జ్యోతిరావ్ పూలే విగ్రహం ఏర్పాటు అంశంపై ఈ నెల 26న హైదరాబాద్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు.

### కవిత డిమాండ్ పై ఘాటుగా స్పందించిన పొన్నం

తెలంగాణ అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం పెట్టాలని ఎమ్మెల్సీ కవిత చేసిన డిమాండ్ పై కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు అణగారిన జీవితాల్లో వెలుగుల దారులు పంచిన మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆ మహనీయుడి విగ్రహం అసెంబ్లీ లో ప్రతిష్టించాలని మీరు కోరడం మరీ విడ్డూరమని కవితపై మండిపడ్డారు. పదేండ్ల అధికారంలో ఉన్నప్పుడు యాదికి లేని మహాత్మా జ్యోతిరావు పూలే గారిని .మీకు ఎరుక చేసిన తెలంగాణ ఓటర్ల చైతన్యానికి వందనమని సెటైర్ వేశారు. అణచివేత కు వ్యతిరేకంగా పూలే సలిపిన పోరాటమే మా ప్రభుత్వానికి ఆదర్శం అందుకే మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ అని పెట్టుకున్నాం, ప్రజా పాలన అందిస్తున్నామన్నారు. మీ నియంతృత్వానికి ఎదురు తిరిగితే ఒక బీసీ మహిళ అని చూడకుండా జగిత్యాల మున్సిపల్ చైర్మన్ ను ఏడిపించింది మీరు కాదా? బీసీ బిడ్డగా అడుగుతున్నా మీ నియోజకవర్గంలో ఎంతమంది బీసీలకు మీరు అధికారాలు ఇచ్చారు? బీసీ మంత్రిగా ఉన్నా నేను ఉద్యమకారుడినే అణగారిన వర్గాలకు అప్పున్ని, సబ్బండ కులాలకు సోదరుడిని మీ పార్టీ అధ్యక్ష పదవి , కార్యనిర్వాహక అధ్యక్ష పదవి, లీడర్ ఆఫ్ అపొజిషన్ బీసీ లకు ఇవ్వగలరా అని ప్రశ్నించారు.

### పొన్నంకు కౌంటర్ ఇచ్చిన కవిత

పొన్నం విమర్శలపై కవిత సోషల్ మీడియా వేదికగా స్పందించారు. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే గారి విగ్రహం ఏర్పాటు చేయాలని రాజకీయాలకు అతీతంగా కోరుతుంటే ఎందుకు మీరు రాజకీయ రంగు పులుముతున్నారనిప్రశ్నించారు. అసెంబ్లీలో పూలే గారి విగ్రహం ఏర్పాటు చేయడమే మీకు అభ్యంతరమా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో బడుగులకు స్థానం ఇవ్వరా.? స్ఫూర్తిదాయక వీరులకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా? అని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే జాగృతి సంస్థ ద్వారా పోరాటం చేసి అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయించామని ఇప్పుడు కూడా అసెంబ్లీ ఆవరణలో పూలే గారి విగ్రహ ఏర్పాటు కోసం రాజకీయాలకు అతీతంగా మరో పోరాటాన్ని సాగిస్తామని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే మహోన్నతుడు, అణగారిన ప్రజల్లో చైతన్యం నింపిన మహా మనిషి! అందుకే ఏప్రిల్ 11 నాటికి పూలే విగ్రహాన్ని తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని భారత జాగృతి తరుపునే కాకుండా యావత్ తెలంగాణ ప్రజల తరుపున వినమ్రంగా మరోసారి కోరుతున్నానన్నారు.

## ఏపీ రాజకీయ పార్టీలకు ఈసీ షాక్

కార్యక్రమం చేపట్టాయి. ఇందులో నకిలీ ఓట్లు ఎక్కువగా ఉన్నాయని ఆరోపిస్తూ ఈసీకి పరస్పర ఫిర్యాదులు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో తుది ఓటర్ల జాబితాను ప్రకటించిన సీఈవో ముకేష్ కుమార్ మీనా మొత్తం 5.6 లక్షల ఓట్లను తొలగించినట్లు ప్రకటించారు. రాష్ట్రంలో తాజా సవరణ తర్వాత తుది ఓటర్ల జాబితా ప్రచురించిన ఈసీ.. మొత్తం 4.08 కోట్ల ఓటర్లు ఉన్నట్లు తేల్చింది. గతేడాది అక్టోబర్ 27న ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేసిన తర్వాత మొత్తం 5.08 లక్షల ఓటర్లు పెరిగినట్లు సీఈవో ముకేష్ కుమార్ వెల్లడించారు. ఇందులో 5 లక్షల మంది యువ ఓటర్లే ఉన్నారన్నారు. నేటి నుంచి రాష్ట్రంలోని కాలేజీలు, యూనివర్శిటీల్లో కొత్త ఓటర్ల నమోదు కూడా చేపట్టనున్నారు. ఏపీలో 14 లక్షల ఓటర్లకు సంబంధించి రాజకీయ పార్టీల నుంచి ఈసీకి ఫిర్యాదులు రాగా ఇందులో 5.6 లక్షల ఓట్లను తొలగించారు. మిగతా ఓట్లు కొనసాగించారు. 10 కంటే ఎక్కువ ఓటర్లు కలిగిన 1.51 లక్షల ఇళ్లలో తనిఖీలు చేపట్టినట్లు సీఈవో ముకేష్ మీనా తెలిపారు. ఉద్దేశపూర్వకంగా ఫామ్ 6, ఫామ్ 7లు దాఖలు చేసిన వారిపై 70 కేసులు నమోదు చేశారు. 80 ఏళ్లకు పైబడిన వారికి ఇళ్లకు వెళ్లి ఓటు నమోదు చేయిస్తామని సీఈవో తెలిపారు. ఓటర్ల జాబితాలో ఫిర్యాదులు అభ్యంతరాల పై సీఈఓ కార్యాలయం లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తున్నారు.

## మేడిగడ్డపై విజిలెన్స్ శాఖ సంచలన రిపోర్టు

మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవటమంటూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించింది. కేవలం ఆరోపించటమే కాకుండా మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీపై విజిలెన్స్ విచారణకు రేవంత్ సర్కార్ ఆదేశాలు కూడా జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్ మెంట్ క్షేత్రస్థాయిలోకి వెళ్లి డ్యామేజ్ అయిన మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించి సంచలన రిపోర్ట్ సిద్ధం చేసింది. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో పెద్ద ఎత్తున కుంభకోణం జరిగినట్లు విజిలెన్స్ శాఖ తేల్చింది. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం పేరుతో రూ.3,200 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసినట్టు నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

మేడిగడ్డ బ్యారేజీలో మొత్తం 11 పిల్లర్లు డ్యామేజ్ అయినట్లు అధికారులు తేల్చినట్టు సమాచారం. బ్యారేజీకి మరమ్మతులు చేసినంత మాత్రాన మొత్తం బ్యారేజీకు గ్యారెంటీ లేదని రిపోర్టులో వెల్లడించినట్టు తెలుస్తోంది. వరద ఉధృతిని అంచనా వేయకుండానే మేడిగడ్డ బ్యారేజీని డిజైన్ చేశారని ఈ బ్యారేజీ కుంగడం అకస్మాత్తుగా జరిగింది కాదని గుర్తించినట్లు సమాచారం. మేడిగడ్డ బ్యారేజీ లోకేషన్, డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ వరకు అంతా గందరగోళంగానే ఉందని అధికారులు తేల్చినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరు దోషులేనని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మధ్యంతర నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ మధ్యంతర నివేదికను వారం రోజుల్లో రేవంత్ సర్కారుకు సమర్పించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

# మెట్రో ఫేజ్ 2 విస్తరణకు రూట్ మ్యాప్ ఖరారు

తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. హైదరాబాద్ నగరంలో ఎక్కువ మంది ప్రయాణికులకు మెట్రో రైలు సేవలు అందుబాటులో ఉండేలా, సిటీలోని నలుమూలాలకు అన్ని ప్రాంతాల నుంచి ఎయిర్‌పోర్ట్ కనెక్ట్ అయ్యేలా కొత్త ప్రతిపాదిత మార్గాలను తయారుచేశారు. దీంతో సామాన్యుల నుంచి సంపన్నుల వరకు మెట్రో రైలు ప్రయాణం మరింత చేరువయ్యే అవకాశం ఉందని మెట్రో అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ మెట్రో ప్రస్తుతం మూడు కారిడార్లలో 69 కిలోమీటర్లు అందుబాటులో ఉంది. మియాపూర్ నుంచి ఎల్బీ నగర్, జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్, నాగోల్ నుంచి రాయదుర్గం వరకు అందుబాటులో ఉంది. ఈ మార్గాల్లో నిత్యం లక్షలాది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తోంది.అయితే మెట్రో ఫేజ్ 2 విస్తరణలో భాగంగా సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ నుంచి ఎంజీబీఎస్ వరకు ఉన్న రెండో కారిడార్‌ను చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్డు వరకు పొడిగించనున్నారు. దీంతోపాటు మరో నాలుగు కారిడార్లలో మెట్రో రైలు మార్గాన్ని సిద్ధం చేయనున్నారు. ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్ల పొడిగించనున్నారు. మరోవైపు, ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్డు వరకు 1.5 కిలోమీటర్లకు విస్తరించనున్నారు. ప్రతిపాదిత కారిడార్ 4 లో భాగంగా నాగోల్ మెట్రో స్టేషన్ నుంచి ఎల్బీ నగర్ మెట్రో స్టేషన్ వరకు, అక్కడ్నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్డు మీదుగా మైలార్ దేవ్ పల్లి, పీ7 రోడ్డు నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు మొత్తం 29 కిలోమీటర్ల వరకు కొత్తగా మెట్రోమార్గాన్ని సిద్ధం చేయనున్నారు. ఈ కారిడార్‌లో మైలార్ దేవ్పల్లి నుంచి ఆరాంఘర్ మీదుగా రాజేంద్రనగర్‌లో ప్రతిపాదించిన హైకోర్టు ప్రాంగణం వరకు 4 కిలోమీటర్లు రూట్ మ్యాప్ ఖరారైంది. కారిడార్ 5లో రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుంచి బయో డైవర్సిటీ జంక్షన్, నానక్ రామ్గూడ జంక్షన్, విప్రో జంక్షన్, అమెరికన్ కాన్సులేట్ (ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్) వరకు 8 కిలోమీటర్ల మెట్రోమార్గం అందుబాటులోకి రానుంది. ఇక, కారిడార్ 6లో మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి బీహెచ్‌ఈఎల్ మీదుగా పటాన్ చెరు వరకు 14 కిలోమీటర్లు మెట్రో మార్గాన్ని విస్తరించనున్నారు. కారిడార్ 7లో ఎల్బీ నగర్ మెట్రో స్టేషన్ నుంచి వనస్థలిపురం, హయత్‌నగర్ వరకు 8 కిలోమీటర్లు కొత్తగా మెట్రోరైలు మార్గానికి రూట్ మ్యాప్ సిద్ధమైంది. కొత్తగా 70 కిలో మీటర్లు మేర సిద్ధం చేసిన రూట్ మ్యాప్ పై తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే తుది నిర్ణయాన్నిప్రకటించనుంది.

## హామీలు అమలు చేయకపోతే తిరుగుబాటే

నల్లగొండ లో ఎన్నికల ప్రచార సరళి మనకు అనుకూలంగా ఉన్నట్టే అనిపించిందన్నారు. ఎక్కడా ఓటమి పై అనుమానాలు రాలేదు కానీ ఎన్నికల ఫలితాలు మరోలా వచ్చాయన్నారు. సూర్యాపేట లో మాత్రమే గెలిచామని పార్టీకి ప్రభుత్వానికి సమన్వయం లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఎదురైందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఈ ఓటమి కి అనేక కారణాలు ఉన్నాయి. ఈ పార్లమెంటు సన్నాహక సమావేశాలు ఆర%శీ%భం మాత్రమేనని కేటీఆర్ తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచి అసెంబ్లీ నియోజక వర్గాల సమీక్ష లు మొదలవుతాయన్నారు. సోషల్ మీడియా లో జరిగిన అసత్య ప్రచారాన్ని మనం గట్టిగా తిపి కొట్ట లేక పోయామని అవతలి వాళ్లు అభూత కల్పనలు ,అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. మనం ఇంకా మాట్లాడటం మొదలు పెట్టనే లేదు కాంగ్రెస్ వాళ్ళు ఉలికి పడుతున్నారన్నారు.కేసీఆర్ అసెంబ్లీ కి వస్తే ఇంకెలా ఉంటుందో ఉహించుకోవాలన్నారు. అధికారం లోకి వస్తామని కాంగ్రెస్ వాళ్లు కూడా కలగన లేదు. అందుకే ఇష్టమొచ్చినట్టు హామీలు గుప్పించారని విమర్శలు ఇచ్చారు.హామీలకు కాంగ్రెస్ పంగనామాలు పెట్టె ప్రయత్నం చేస్తో%శీ%ది అయినా వదిలి పెట్టమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచే%శీ%దుకు రేవంత్ రెడ్డి అడ్డమైన మాటలు చెప్పారు. కార్యకర్తలు ఉదాసీన వైఖరి మీమా%శీ%స వీడాలి ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఏం మాట్లాడారు ఇపుడేం చేస్తున్నారో ప్రజలకు విడమరచి చెప్పాలని పిలుపునిచ్చారు. కోమటి రెడ్డి గత నవంబర్ లోనే కరెంటు బిల్లులు కట్టవద్దని చెప్పారని గుర్తు చేశారు. నల్లగొండ ప్రజలు బిల్లులు కట్టకుండా కోమటి రెడ్డి కే పంపండని సూచించారు. సాగర్ ఆయకట్టు కు కాంగ్రెస్ పాలన లో మొదటి సారి క్రాప్ హాలీడే ప్రకటించే దుస్థితి దాపురించిందన్నారు. కృష్ణా రివర్ బోర్డు కు ప్రాజెక్టులను అప్పగి%శీ%చి తెలంగాణ జుట్టు ను కాంగ్రెస్ కేంద్రం చేతి లో పెడుతోందని శ్రీ రాం సాగర్ చివరి ఆయకట్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎండ బెడు తోందన్నారు. కరెంటు కోతలు అపుడే మొదలు అయ్యాయి కాంగ్రెస్ బీజేపీ అక్రమ బంధం నల్లగొండ మున్సిపాలిటీ అవిశ్వాస%శీ% లో బయట పడిందన్నారు. రేవంత్ భుజం మీద తుపాకీ పెట్టి మోడీ బీ ఆర్ ఎస్ ను కాలుస్తారట మైనారిటీ సోదరులకు కాంగ్రెస్ బీజేపి అక్రమ సంబంధం గురించి చెప్పాలన్నారు. రాహుల్ అదానీ ని దొంగ అన్నారు రేవంత్ దొర అంటున్నాడని విమర్శించారు. కేసీఆర్ పై ప్రజల్లో సానుభూతి వెల్లువలా ఉంది ఈ పరిస్థితి ని పార్లమెంటు ఎన్నికల్లో సానుకూలంగా మలచుకోవాలన్నారు. కాంగ్రెస్ కు ఇప్పటికే అనేక వర్గాలు దూరం అయ్యాయి నల్లగొండ పార్లమెంటు ఎన్నికల్లో సమష్టి గా పనిచేసి గెలుద్దామని కేటీర్ పిలుపునిచ్చారు. జనవరి 3 ఆదిలాబాద్ తో ప్రారంభమైన సమావేశాలు నల్లగొండ తో ముగిశాయి.

## రాహుల్ గాంధీకి ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలి

ఉన్న జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద షర్మిల నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ దేశంలో బీజేపీ నిరంకుశ పాలన సాగిస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ యాత్రపై దాడి చేయడం దారుణమన్నారు. దేశంలోని సాధారణ ప్రజల హక్కుల రక్షణకై రాహుల్ గాంధీ యాత్ర సాగిస్తున్నారని, అటువంటి యాత్రపై బీజేపీ గూండాలు దాడులకు తెగబడడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ఈ తరహా దాడులతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులను భయపెట్టలేరని ఆమె స్పష్టం చేశారు. ఇప్పటికైనా బీజేపీ నిరంకుశ విధానాలకు స్వస్తి చెప్పాలని పిలుపునిచ్చారు. అస్సాంలో బీజేపీ అధికారంలో ఉందని, శాంతియుతంగా సాగుతున్న యాత్రపై దాడులు చేయడాన్ని ప్రజాస్వామ్యం అంటారా..? అని ఆమె ప్రశ్నించారు. రాహుల్ గాంధీని గుడికి వెళ్లనీయకుండా అడ్డుకుంటున్నారని, నిరంకుశ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని షర్మిల స్పష్టం చేశారు.ఆర్ఎస్ఎస్, బీజేపీ, వీహెచ్‌పీ వాళ్లు తప్పా మరొకరు గుళ్లకు వెళ్లకూడదా.? దేశంలో బతకకూడదా.? అని ఆమె ప్రశ్నించారు. బీజేపీ చర్యలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, ఎన్నికలు సమయంలో సరైన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఈ తరహా దాడుల ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమని ఆమె పేర్కొన్నారు. దాడికి పాల్పడిన రాష్ట్రంలో బీజేపీయే అధికారంలో ఉందని, రాహుల్ గాంధీకి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. ప్రజల హక్కులను కాపాడేందుకు సాగిస్తున్న యాత్రపై దాడి చేయడం దారుణమన్నారు. భారత పౌరుల హక్కులు కోసం కొట్లాడే దిశగా రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్రను మొదలు పెట్టారన్నారు. అంతకుముందు చేసిన భారత్ జోడో యాత్రలో భాగంగా నాలుగు వేల కిలో మీటర్లు చేస్తే అడుగడుగునా బీజేపీ, కాంగ్రెస్ వ్యతిరేక ప్రభుత్వాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. ఈ తరహా చర్యలను మానుకోవాలని ఆమె పిలుపున్చారు. ఈ తరహా దాడులను ప్రజాస్వామ్యం అంటారా.? అని ఆమె ప్రధాని మోదీని ప్రశ్నించారు.

### గాంధీ విగ్రహానికి నివాళి.. నినాదాలు

పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆమె విశాఖలో తొలి పర్యటనకు శ్రీకారం చుట్టారు. సాయంత్రం ఏడు గంటలకు గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్న ఆమె 20 నిమిషాలపాటు అక్కడ కూర్చుని నిరసన తెలిపారు. ముందుగా గాం?ధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం నేలపై కూర్చుని నినాదాలు చేశారు. మోదీ డౌన్ డౌన్, బీజేపీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సుమారు ఐదు నిమిషాలపాటు బీజేపీ, మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేసిన షర్మిల.. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ విన్నవించారు.

### భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

షర్మిల యాత్ర కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఎయిర్‌పోర్టు నుంచి షర్మిల వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు భారీగా తరలివచ్చారు. ఆమెతోపాటు పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాకూర్, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరారావు, కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు, మాజీ పీసీసీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు, రాకేష్ రెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు గంపా గోవింద్, పార్టీ నాయకులు వజ్జపర్తి శ్రీనివాస్, చోడదాసి సుధాకర్, మూల వెంకటరావుతోపాటు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు. ఎయిర్ పోర్టు నుంచి కార్లతో ఆమె కాన్వాయ్ వెంట వచ్చారు. ఇక్కడ పర్యటన అర్ధగంటలో ముగించుకున్నారు. ఇక్కడి నుంచి శ్రీకాకుళం పర్యటనకు ఆమె వెళుతున్నట్టు పార్టీ శ్రేణులు వెల్లడించారు.

## జాతీయ బాలిక దినోత్సవ వార్షికోత్సవాలు

**- బేటి బచావో - బెటి పడవో - అడ పిల్లలను రక్షిద్దాం -ఆడపిల్లలను చదివిద్దాం**

**నాగర్ కర్నూల్** అడ పిల్లలను రక్షిద్దాం -ఆడపిల్లలను చదివిద్దాం అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా లోని లింగాల మండలం కేంద్రం లోనీ కే జీ బి వి లో డివిజనల్ స్థాయి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలా అధ్వర్యంలో కబడ్డీ కోకో తదితర ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లలు క్రీడలతో పాటు అన్ని రంగాలలో రాణించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి కే లింగమ్మ, వైస్ ఎంపిపి నారాయణ గౌడ్, తహసిల్దార్ ఉమా, బీ ఆర్ ఎస్ నాయకులు కేటి తిరుపతయ్య, కో ఆఫ్ సభ్యులూ ఎం డి శెఫి. ఎంఈవో చంద్రుడు, ఎస్ ఓ శారద, సి డి పి ఓ లక్ష్మి. దమయంతి. సూపర్ వైజర్ భారతి. గిరిజా. పి డీ పాండు, హెడ్ మాస్టర్ శేఖర్. తది తరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో భారీ పేలుడు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మాదాపుర్ పోలీస్ స్టేషన్‌లో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. సీజ్ చేసిన గ్యాస్ సిలిండర్ పేలటంతో ఈ భారీ ప్రమాదం సంభవించింది. అయితే హోటళ్లు, రెస్టారెంట్లపై దాడులు చేసినప్పుడు సీజ్ చేసిన సిలిండర్లను పోలీస్ స్టేషన్ వెనుక ప్రదేశంలో ఉంచారు సిబ్బంది. కాగా అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ జరగడంతో జనమంతా రాత్రి సమయంలో రామ జ్యోతులు వెలిగించి దీపావళి జరుపుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు భక్తులు దీపాలు వెలిగించారు. ఆనందంతో కొంత మంది బాణాసంచా కూడా పేల్చారు. అయితే.. పోలీస్ స్టేషన్ సమీపంలో బాణాసంచా పేల్చగా వాటి నిప్పు రవ్వలు ఎగిసిపడి సీజ్ చేసిన స్క్రాప్‌పై పడటంతో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి.స్క్రాప్‌లో సిలిండర్లు కూడా ఉండగా అవి కూడా బ్లాస్ట్ అవ్వటంతో పెద్ద ఎత్తున అగ్ని కీలలు ఎగిసిపడ్డాయి. చూస్తుండగానే మంటలు భారీగా వ్యాపించాయి. దీంతో పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది బయటకు పరుగులు తీశారు. మంటల ప్రభావంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలుముకున్నాయి. ప్రమాదాన్ని గమనించిన వెంటనే పోలీసులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది పోలీసులతో కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే సిలిండర్లు వరుసగా పేలటంతో అగ్నిప్రమాదం పెద్దదైంది. అగ్నిప్రమాద సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. పోలీస్ స్టేషన్ పక్కనే దేవాలయం, మరోవైపు నివాస భవనాలు కూడా ఉండటంతో పరిసర ప్రాంతంలో భయానక పరిస్థితి నెలకొంది. పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడుతుండటంతో చుట్టుపక్కల వాళ్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీస్ స్టేషన్ కూడా ప్రధాన రోడ్డుకు దగ్గరే ఉండటంతో మంటల ప్రభావానికి వాహనదారులు కూడా వెళ్లేందుకు భయపడ్డారు. సిలిండర్లు పేలిన శబ్దాలతో భయభ్రాంతులకు గురైన స్థానికులు ఏం జరుగుతుందోనని తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

## విద్య ద్వారానే ఉన్నత స్థానాలు

**- ప్రతిభా పుస్కారాల ప్రదానంలో ప్రముఖులు.**



**బద్వేలు** విద్య ద్వారానే ఉన్నతస్థానాలు చేరుకునే అవకాశం ఉందని, కష్టపడి ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులకు , గురువులకు సమాజానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ బడిగించల జయలక్ష్మి, శ్రీమత్ అహోబిల తొగటవీర క్షత్రియ అన్నదాన సత్రం అధ్యక్షులు పల్లా శేషయ్య, సెంట్రల్ జీఎస్టీ కడప సూపరింటెండెనీట్ గొరిగే శివ శంకర్ లు విద్యార్థులకు పిలుపునిచ్చారు. జమ్మల మడుగు తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు వారు ఈరోజు ప్రతిభా పురస్కారాల క్రింద నగదు,జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలుఅందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను, సృజనాత్మక శక్తిని వెలికి తీయడంలో ఇలాంటి ప్రతిభ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్య ద్వారానే అసమానతలు కూడా రూపుమాపవచ్చు అని తెలిపారు. కష్టపడి చదివితేనే కోరుకున్న స్థానాలను చేరుకోవచ్చు అన్నారు. పేద విద్యార్థులకు విద్య ఒక వరమని, ప్రణాళికాబద్ధంగా, క్రమశిక్షణ ,అంకితభావం, పట్టుదలతో చదివి సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న వారు ఇతరులకు చేయూత అందిస్తే మరింతగా రాణించే అవకాశం ఉందన్నారు. విరివిగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న జమ్మలమడుగు తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు.కాగా ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వేరువేరుగా ప్రథమ ,ద్వితీయ , తృతీయ బహుమతుల కింద రు5116, రు3116, రు2116లతోపాటు,ప్రోత్సాహక బహుమతు ల క్రింద 21మందికి రు 1116 లు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బండారు సూర్యనారాయణ ,బందా శంకర్, కోశాధికారి కుందా భాస్కర్ ,కడప నగర శాఖ అధ్యక్షులు కళ్యా సుధాకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహారావు , ప్రధాన కార్యదర్శి సుంకర రామచంద్రుడు, జమ్మలమడుగు తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షులు కవలా రామయ్య, ప్రధాన కార్యదర్శి చౌడం పుణ్యమూర్తి, కోశాధికారి వంకం పద్మనాభం, కళ్యాణమండపం, దేవస్థానమీ అధ్యక్షులు గంజికుంట తిరుమల దాసు, ప్రొద్దుటూరు తొగట వీర క్షత్రియ కళ్యాణమండపం అధ్యక్షులు బండారు రఘురామయ్య, మో రగుడి సర్పంచ్ చౌడం జొల్లు కొండయ్య ,వంకం లక్ష్మీనారాయణ ,ముప్పూరి సుబ్బయ్య, వంకం మురళి, మద్దకం ధనుంజయ, ఉమ్మడిశెట్టి వెంకటేష్, తిప్పాబత్తిన గోపాల్ దాస్, బడిగింజల రామకృష్ణ, కాటా రామదాస్, బడిగింజల చంద్రమౌళి, పల్లా జ్వాలావతి పెద్ద సంఖ్యలో తొగటవీర క్షత్రియ కులబాంధవులు పాల్గొన్నారు.

## బద్వేలు సుమిత్రానగర్‌లో
# నీటి కష్టాలు

- **పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు**
- **ఎన్నిసార్లు చెప్పినా పట్టించు కొని ఏ ఈ , నీటి సరఫరా సూపర్వైజర్**
- **ఎమ్మెల్యే మాట కూడా ఖాతరు చేయని మున్సిపాలిటీ అధికారులు**
- **ఆరు రోజులు ఒకసారి నీటి సరఫరా**



**బద్వేలు** బద్వేల్ మున్సిపాలిటీలోని 9వ వార్డు, పదవ వార్డు, 14వ వార్డు, 15 వ వార్డు 16వ వార్డు కు మున్సిపాలిటీ అధికారులు నీటి సరఫరా సక్రంగా చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయా వార్డు ప్రజలు వాపోతున్నారు. త్రాగునీటి సరఫరా ఆరు రోజులకు ఒకసారి జరుగుతుందని, అది కూడా కేవలం ఒక్క గంట మాత్రమే సరఫరా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు నెలల త్రాగునీటి సమస్యపై బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ దృష్టికి ప్రజలు తీసుకుపోగా ఎమ్మెల్యే స్పందించి గత ఆరు నెలల క్రితం ఆమె అధికారుల సమావేశం ఏర్పాటు చేసి త్రాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బంది చేయవద్దని రోజు మార్చి రోజు అందించాలని ఆదేశించారు. అన్నింటికన్నా ప్రజల కు త్రాగునీరు ఎంత అవసరమని త్రాగునీటి సరఫరా లో ప్రజలకు ఇబ్బంది చేస్తే తగు చర్యలు తీసు కుంటామని అధికారులకు, నీటి సరఫరా ఏ ఈ కి మరియు సూపర్వైజర్లకు హెచ్చరికలు చేశారు. కానీ ఎమ్మెల్యే మాట గాలికి వదిలేసి ఎమ్మెల్యే మాట కూడా ఖాతరు చేయకుండా యధాతథంగా వ్యవహరిస్తున్నారు అనిఅంటున్నారు. గతంలో బద్వేల్ మున్సిపాలిటీ ఏఈగా "కార్తికేయ" పనిచేస్తున్నప్పుడు నీటి సరఫరా సక్రమంగా జరిగేదని, ప్రస్తుతం ఏఈ గా పని చేస్తున్న" జగదీష్" కు నీటి సరఫరా లో అవగాహన లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంటున్నారు. బద్వేల్ మున్సిపాలిటీకి నీటి సరఫరా కోసం బ్రహ్మ సాగర్ లో పుష్కలంగా నీళ్లు ఉన్నా మరి ఎందుకు నీటి సరఫరా చేయడంలో ఎందుకు విఫలమైతున్నారు అర్థం కావడం లేదని అంటున్నారు. మున్సిపాలిటీ ఏఈ జగదీష్ కు అవగాహన లేకపోవడ మో లేక నిర్లక్ష్య ధోరణి కావడ మో అర్థం కావడం లేదని అంటున్నారు ఏ ఈ సూపర్వైజర్ల నిర్వహణ వల్ల త్రాగునీటి ఇబ్బందులు పడుతున్నా మనీ అంటున్నారు. ఇప్పటికైనా పాలకులు, మున్సిపాలిటీ అధికారులు నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి పెట్టి" కార్తికేయ" ఏఈ గా ఉన్నప్పటి పద్ధతినే పాటిస్తే నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందని రోజు మార్చి రోజు నీరు సరఫరా జరిగే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా స్పందించి త్రాగునీటి నీ రోజు మార్చి రోజు అందించాలని కోరుతున్నారు.

# అయోధ్యలో తారల సందడి









అయోధ్యలో రాముడి ప్రతిష్ట జరగబోతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ ప్రపంచం రామనామ స్మరణతో భక్తితో పులకరించిపోయింది. ఆహ్వానాన్ని పురస్కరించుకొని బాలీవుడ్, టాలీవుడ్, తమిళనాడు, మలయాళం నుండు అనేకమంది నటీనటులు అయోధ్య నగరాన్ని చేరుకున్నారు.హైదరాబాద్ నుండి మెగా స్టార్ చిరంజీవి, భార్య సురేఖతో పాటుగా తనయుడు రామ్ చరణ్ కూడా అయోధ్యకు చేరుకున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ అంబానీ కూడా కనిపించారు. తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కూడా అయోధ్యకి చేరుకున్నారు. అక్కడ అతను తన ప్రియ మిత్రుడు అనుపమ్ ఖేర్‌ని కలవటంతో చాలా సంతోషంగా కనిపించారు. ఇక బాలీవుడ్ నుండి రణబీర్ కపూర్, అతని భార్య అలియా భట్ కూడా ప్రత్యేక ఆహ్వానాన్ని పురస్కరించుకొని అయోధ్య నగరం చేరుకున్నారు. వారితో పాటు దర్శకుడు రోహిత్ శెట్టి కూడా వున్నారు. బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్, తనయుడు అభిషేక్ బచ్చన్ మిగతా కుటుంబ సభ్యులతో అయోధ్య నగరం చేరుకున్నారు. రామ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని కన్నులారా వీక్షించడానికి బచ్చన్ కుటుంబం అంతా అయోధ్య చేరుకున్నారు. నటి మాధురి దీక్షిత్ తన భర్తతో అయోధ్య నగరం చేరుకొని ఈ ఉత్సవం వీక్షించడానికి వచ్చారు. కత్రినా కైఫ్, భర్త విక్కీ కౌశల్ తో భారతీయ సంప్రదాయమైన చీరలో కనిపించి, అయోధ్య నగరం చేరుకున్నారు. ప్రముఖ నటి కంగనా రనౌత్ ఒకరోజు ముందుగానే అయోధ్య నగరానికి చేరుకున్నారు. అక్కడ మందిరాలని శుభ్రం చేస్తూ, హోమం కూడా చేశారు.

## ఆర్జీవికి మరోమారు
# చుక్కెదురు

### వ్యూహం సెన్సార్ సర్టిఫికెట్ నిషేధం పొడిగింపు





ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో రూపొందిన 'వ్యూహం' సినిమా సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ సస్పెన్షన్‌ను తెలంగాణ హైకోర్టు మరోసారి పొడిగించింది. మరో మూడు వారాల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. 'వ్యూహం' సినిమాలో ఉన్న అభ్యంతరకర సన్నివేశాలను తొలగించి మరోసారి రివ్యూ చేయాలని సెన్సార్ బోర్డు నిపుణుల కమిటీని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కొత్త సెన్సార్ సర్టిఫికెట్ జారీ విషయంలో మూడు వారాల్లోపు నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది. వాస్తవానికి గత ఏడాది ఈ సినిమా విడుదల కావాల్సి ఉండగా.. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ సినిమాపై హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ సినిమా రాజకీయంగా తమను కించపరిచే విధంగా, తమ ప్రతిష్టతకు భంగం కలిగించే విధంగా ఉందంటూ నారా లోకేష్ పిటిషన్‌లో పేర్కొన్నాడు. అయితే ఈ పిటిషన్‌ను విచారించిన సింగిల్ బెంచ్ ఈ నెల 11 వరకు విడుదలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ తీర్పును సవాల్ చేస్తూ నిర్మాత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఉన్నత న్యాయస్థానం గత బుధవారం విచారణ చేపట్టింది. సినిమా సకాలంలో విడుదల కాకపోవడం వల్ల కోట్లల్లో నష్టం వచ్చిందని నిర్మాత తరఫున న్యాయవాది కోర్టుకు విన్నవించారు. స్పందించిన హైకోర్టు సింగిల్ బెంచ్‌లోనే తేల్చుకోవాలని పిటిషనర్‌కు స్పష్టం చేయడంతో సినిమా విడుదలపై ప్రతిష్టంభన కొనసాగుతుంది.

## హనుమాన్ సీక్వెల్..
# జై హనుమాన్!

తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించిన 'హను-మాన్' చిత్రం ఈ సంక్రాంతికి విడుదలై ఎంతగా విజయం సాధించిందో తెలిసిందే! సూపర్ హీరో కథకు ఇతిహాసాన్ని జోడించి ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన ఈ చిత్రానికి కొనసాగింపుగా 'జై హనుమాన్'ను తెరకెక్కించనున్నారు. ఈ చిత్రాన్ని ఉద్దేశించి ప్రశాంత్ వర్మ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సీక్వెల్‌లో తేజ హీరో కాదని తెలిపారు. 'హను-మాన్' సక్సెస్‌లో భాగంగా ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని పంచుకున్నారు.'హను-మాన్' కంటే వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉండబోతోంది. ఈ సీక్వెల్‌లో తేజ సజ్జా హీరో కాదు. 'జై హనుమాన్'లోనూ అతడు హనుమంతుడు పాత్రలో కనిపిస్తాడు. కానీ, ఆ సినిమా హీరో ఆంజనేయ స్వామి. ఆ పాత్రను స్టార్ హీరో చేస్తారు. 2025లో ఈ చిత్రాన్ని విడుదల చేస్తాం. దీనికంటే ముందు నా నుంచి మరో రెండు చిత్రాలు రానున్నాయి. అందులో ఒకటి 'అధీర'. మరొకటి 'మహాకాళి' అని ప్రశాంత్ వర్మ వెల్లడించారు. రూ.45 కోట్ల బడ్జెట్‌తో 'హను-మాన్' చేశామని చిత్ర బృందం తెలిపింది. విడుదలైన పది రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్లు వసూళ్లు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

ప్రస్తుతం దేశం మొత్తం వినిపిస్తున్న మాటలు రెండు మాత్రమే అందులో ఒకటి జై శ్రీరామ్ కాగా మరోటి హనుమాన్. మొదటిది అయోధ్యలో రామ మందిర ప్రారంభం, బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశం మొత్తం జై శ్రీరామ్ నామ స్మరణలతో మారుమ్రోగుతుండగా మరోవైపు హనుమాన్ సినిమా ప్రపంచవ్యాప్తంగా అప్రతిహతంగా దూసుకెళుతూ కలెక్షన్ల రికార్డులు సృష్టిస్తుండడంతో పాటు తెలుగు వారి గురించి మరోసారి చర్చించేలా చేస్తోంది. ఇప్పటికి రిలీజైన అన్ని చోట్ల నుంచి సూపర్ పాజిటివ్ తెచ్చుకుంది. గతంలో ఎప్పుడు చూడని రికార్డులను తిరగ రాస్తున్నది. రోజురోజుకు కలెక్షన్లను పెంచుకుంటూ పోతుంది. ఈ హవా మరో వారం పదిరోజులు ఉండేలా కనిపిస్తోంది. ఓవర్సీస్‌లో 4కోట్ల 10 లక్షల బ్రేక్ ఈవెన్‌తో విడుదలైన హనుమాన్ సినిమా ఈరోజు వరకు రూ33 కోట్లకు పైగా కలెక్షన్లు సంపాదించి గుంటూరు కారం వసూళ్లను దాటేసింది.




## నచ్చింది ఎంచుకునే
# స్వేచ్ఛ ఉంది: తాప్సీ



'డంకీ' సక్సెస్‌ను ఆస్వాదిస్తున్న తాప్సీ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'యానిమల్' చిత్రంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ' ఇండస్ట్రీ ఏదైనా నటీనటులకు ఒక పవర్ ఉంటుంది. దాంతోపాటే కొన్ని బాధ్యతలు కూడా ఉంటాయి. ఇతర నటీనటులను వేలెత్తి చూపించి.. వాళ్లు ఇలాంటివి చేయకుండా ఉండాల్సిందని చెప్పే మనస్తత్వం నాకు లేదు. ఎందుకంటే, అది వాళ్ల వ్యక్తిగత అభిప్రాయం. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం. నచ్చింది ఎంచుకునే స్వేచ్ఛ సమాజం మనకు ఇచ్చింది. నేను అయితే అలాంటి కథలకు ఓకే చెప్పను' అని తాప్సీ అన్నారు. దేశ సరిహద్దుల ద్వారా అక్రమంగా ప్రయాణించడాన్ని డాంకీ ట్రావెల్ అంటారు. పంజాబీ వాళ్లు దానిని 'డంకీ' అని పిలుస్తుంటారు, అలా.. భారత్ నుంచి ఎన్నో దేశాలు దాటి యూకేలోకి అక్రమంగా ప్రవేశించే స్నేహితుల చుట్టూ తిరిగే కథతో రూపొందిన చిత్రమిది. రాజ్‌కుమార్ హిరాణీ దర్శకత్వం వహించారు. షారుక్ ఖాన్, విక్కీ కౌశల్, తాప్సీ కీలక పాత్రలు పోషించారు. కామెడీ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం డిసెంబర్ 21న విడుదలై విజయం సాధించింది.

# అభినవ్ గోమఠం..మస్తు షేడ్స్ ఉన్నాయిరా !



టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ అభినవ్ గోమఠం గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. మళ్లీరావా చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి 'ఈ నగరానికి ఏమైంది', 'మీకు మాత్రమే చెప్తా', 'ఇచ్చట వాహనములు నిలపరాదు' సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక ఈ సినిమాలు ఇచ్చిన జోష్‌తో ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. అభినవ్ గోమఠం తాజాగా నటిస్తున్న కామెడీ ఎంటర్‌టైనర్ మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా.!. ఈ సినిమాకు తిరుపతి రావు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకోగా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ మూవీ నుంచి ఫస్ట్ షేడ్‌ని త్వరలోనే విడుదల చేయనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. కాసుల క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై వంశీ నందిపాటి సమర్పణలో ఆరేం రెడ్డి, ప్రశాంత్, భవాని కాసుల నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు రచన ,దర్శకత్వం: తిరుపతి రావు. నిర్మాతలు: ఆరెం రెడ్డి, ప్రశాంత్ వి, భవానీ కాసుల. ఞాఎఅ: సంజీవ్ట్ ఃఉఓ: శామ్యూల్ ంఃజ ఆక్షఖ: సిద్దార్థ స్వయంభూ ఎడిటర్: రవితేజ గిరిజాల. డైలాగ్స్: రాధా మోహన్ గుంటి ప్రొడక్షన్ డిజైనర్: శరవణన్ వసంత్. సాహిత్యం: కిట్టు విస్సప్రగడ. గాయకులు: శ్రీరామ్, హేమచంద్ర

# టౌన్ ప్లానింగ్ ఏసీపి గిరిరాజ్

# అవినీతికి అంతం లేదా.?

## కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో లంచాలదే రాజ్యం

- వివరణ కోసం ఫోన్ చేసిన ఫోన్ ఎత్తని ఏసీపీ గిరిరాజ్, చైన్ మెన్లు, న్యాక్ ఇంజనీర్లు
- లంచాలు ఇస్తే కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ లో ఎలాగైనా నిర్మించుకోవచ్చా.?
- కాగితాలకే పరిమితినమైన నోటీసులు, టౌన్ ప్లానింగ్ అనుమతులు







**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయి అధికారులకు లక్షల్లో జీతాలు వస్తున్న అవినీతి అక్రమాలు మాత్రం యధావిధిగా కొనసాగిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పత్రికలో కథనాలు వచ్చిన కాప్రా సర్కిల్ ఏసీపి గిరిరాజ్ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం ప్రజలను విస్మయానికి గురిచేస్తుంది. టౌన్ ప్లానింగ్ అధికారులు భారీగా లంచాలకు అలవాటు పడి అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతూ కోట్ల అక్రమ సొమ్ము సంపాదిస్తున్నారని అందుకోసమే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాప్రా సర్కిల్ పరిధిలో న్యాక్ ఇంజినీర్లు, చైన్ మెన్లు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతుందని అక్రమ నిర్మాణాలను పొంచి పోషించడంలో వీళ్ళదే కీలక పాత్రగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలకు ఒక నోటీసు ఇచ్చి చర్యలు తీసుకోకుండా రెండో నోటీసు ఇవ్వకుండా లంచాలు తీసుకొని సిబ్బంది అంతా తామే నడిపిస్తూ అక్రమార్కులకు పూర్తిగా సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.




### నోటీసులు లేవు.. చర్యలు లేవు..

కాప్రా సర్కిల్ పరిధిలో న్యాక్ ఇంజనీర్లు, చైన్ మెన్ లు ఏకమై అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేయకుండా భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన అధికారులు సిబ్బంది చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే కాప్రా సర్కిల్ పరిధిలో ప్రజావాణి కార్యక్రమం వృధానేనని ఉన్నత అధికారులు కూడా అవినీతి అక్రమాలను ప్రజల సమస్యలను తీర్చడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎంత భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చని ప్రజలు ఆరోపిస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని చైన్ మెన్ లకు, న్యాక్ ఇంజనీర్లకు ప్రతినెల లంచాలే లక్షలలో వస్తున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి విజిలెన్స్ అధికారులు కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది అవినీతిపై దృష్టి సారిస్తే భారీ స్థాయిలో అవినీతి ఆక్రమాలు బయటపడతాయని ప్రజలు కోరుతున్నారు.




# తెలంగాణలో పెన్షన్

# రూ 4 వేలకు పెంపు హామీ

## – ప్రభుత్వం తాజా నిర్ణయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెన్షన్ రూ 4 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఫిబ్రవరిలో కొత్త పింఛన్ డబ్బులు ఇస్తారని లబ్ది దారులు ఆశించారు. కానీ, ప్రభుత్వం నుంచి వస్తున్న సమాచారం మేరకు ఈ నెల కూడా పాత ఫించన్లే అందనున్నాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం పింఛన్లు పెంచుతామని చెప్పినా ఇందుకు సంబంధించి సర్కార్ నుంచి ఎటువంటి స్పష్టత రాకపోవడంతో అధికారులు ఈ నెల కూడా పాత పద్ధతిలోనే పింఛన్లు చెల్లించేందుకు సిద్ధమవుతున్నారు.

### అమలు ఎప్పుడు

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ మొత్తం రూ 4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చింది. ప్రస్తుతం సాధారణ పింఛను రూ. 2,016, దివ్యాంగులకు రూ. 3,016 ఇస్తున్నారు. అయితే కాంగ్రెస్ చేసిన హామీల్లో సాధారణ పింఛను రూ. 4,000, దివ్యాంగులకు రూ. 6,000 ఇస్తామని చెప్పారు. డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో, జనవరి లో ఇవ్వటం సాధ్యపడలేదు. ఫిబ్రవరిలో పెరిగిన పెన్షన్ అందుతుందని లబ్దిదారులు ఆశించారు. కానీ, పాత తరహాలోనే పింఛన్లను ఇస్తున్నారు. ఒకట్రెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లోకి పింఛన్ల సొమ్ము జమ అయ్యేలా సన్నాహాలు చేస్తున్నారు.

### ఈ నెల పాత పెన్షనే

అధికారంలోకి వచ్చిన తరువాత వంద రోజుల్లోగా అమలు చేస్తామని తాము హామీ ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కానీ, పెన్షన్ విషయంలో పలువురు నేతలు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పిన అంశాన్ని లబ్దిదారులు గుర్తు చేస్తున్నారు. మార్చి 15వ తేదీకి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి కానుంది. పథకాల అమల్లో భాగంగా ఇప్పటికే ప్రజాపాలన ద్వారా దర ఖాస్తులు స్వీకరించారు. మొత్తం పథకాలు అన్నీ ఒకేసారి అమల్లోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో ఇప్పటికే 44 లక్షల మంది పింఛనుదారులు ఉండగా.. కొత్త పింఛన్ల కోసం తాజాగా 24.84 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో ఎన్నింటికి ఆమోదం లభిస్తుందో చూడాలి.

### విద్యుత్ బిల్లుల పై సందిగ్ధత

ఇక, విద్యుత్ బిల్లుల చెల్లింపు పైనా సందిగ్ధత కొనసాగుతోంది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. అయితే, తాజాగా మాజీ మంత్రి కేటీఆర్ జనవరి కరెంట్ బిల్లులు చెల్లించవద్దని పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ నేతలు విద్యుత్ బిల్లులు తాము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చెల్లించవద్దంటూ చేసిన వ్యాఖ్యల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో, ఇప్పుడు ఈ నెల బిల్లులు చెల్లింపు పైన వినియోగదారుల్లో సందిగ్ధత కొనసాగుతోంది. ప్రభుత్వం బిల్లుల చెల్లింపు పైన ప్రకటన చేయాలని కోరుతున్నారు. విద్యుత్ అధికారులు మాత్రం ఉచిత విద్యుత్ పైన తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు లేవని, బిల్లులు చెల్లించాల్సిందేనని చెబుతున్నారు.

# కఠిన దీక్షను విరమించిన మోడీ

## - ప్రాణప్రతిష్ఠ ముగియడంతో చరణామృత్ సేవనం



**అయోధ్య (ప్రశ్న న్యూస్):** అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోదీ తన ఉపవాసాన్ని విరమించారు. ఈ క్రతువు కోసం 11 రోజుల నుంచి ఆయన ఉపవాస నియమాలను పాటిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం అనంతరం రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు గోవింద్ దేవ్ గిరి మహారాజ్ ప్రధాని మోదీకి 'చరణామృత్' ను తాగించారు. అనంతరం ప్రత్యేక అనుష్ఠానం పాటించినందుకు ఆయన్ను అభినందించారు. తాను 11 రోజుల పాటు ప్రత్యేక అనుష్ఠానం పాటించనున్నట్లు ప్రధాని మోదీ జనవరి 12వ తేదీన ప్రకటించారు. ఈ మేరకు ఆయన యూట్యూబ్ ఛానల్‌లో సందేశాన్ని పోస్టు చేశారు. అయోధ్యలో చారిత్రక ఘట్టానికి సాక్షిగా ఉండటం తన అదృష్టమని పేర్కొన్నారు. 'రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా 11 రోజులే ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ప్రజల తరఫున ప్రాతినిధ్యం వహించే అదృష్టం దేవుడు నాకిచ్చాడు. దీనిని దృష్టిలో పెట్టుకొనే నేటి నుంచి ప్రత్యేక అనుష్ఠానం పాటిస్తున్నా' అని నాడు పేర్కొన్నారు. ఇందులోభాగంగా కేవలం దుప్పటి మాత్రమే వేసుకొని నేలపై నిద్రించారు. కొబ్బరినీళ్లు మాత్రమే తాగారు. అనుష్ఠానంలో భాగంగా పాటించే నియమాల మేరకు సూర్యోదయానికి ముందే నిద్ర లేవటం, యోగా.. ధ్యానం చేయటం వంటివి ఆచరించారు. ప్రాణ ప్రతిష్ఠ పూర్తయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 11 రోజుల అనుష్ఠాన దీక్షని విరమించారు. గోవింద్ దేవ్ గిరి మహారాజ్ చేతుల మీదుగా ఆయన తీర్థం తీసుకున్నారు. దీన్ని చరణామృత్‌గా పిలుస్తారు. పాలతో తయారు చేసిన ఈ తీర్థాన్ని పూజాక్రతువులో వినియోగిస్తారు. ఇదే తీర్థాన్ని ప్రధాని మోదీకి ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ సమయంలో ప్రధాని మోదీపై ఆయన ప్రశంసలు కురిపించారు. కొంత మంది ఆధ్యాత్మిక గురువుల ఉపదేశం మేరకు ఈ మంత్రాన్ని ఆయన రోజూ జపించారు. ఇలాంటి దీక్ష చేసే సమయంలో ఈ మంత్రాన్ని జపించడం చాలా ముఖ్యమని, అది ఎంతో శక్తిమంతమైనదనీ తెలుస్తోంది. కొన్ని పవిత్ర గ్రంథాలనూ పఠించారు. కొన్ని కఠినమైన నిబంధనలు పాటించారు. చాలా నిష్ఠగా ఉన్నారు. నేలపైనే నిద్రించారు. రోజూ గోపూజ చేయడంతో పాటు దానాలు చేశారు. ముఖ్యంగా అన్నదానం, వస్త్రదానం చేశారు. షెడ్యూల్ ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఈ నిష్ఠను కచ్చితంగా అనుసరిస్తానని ప్రధాని మోదీ తన సన్నిహితులతో చెప్పారు.

# అయోధ్య ప్రతిష్టకు హాజరైన ఇమాం



**అయోధ్య (ప్రశ్న న్యూస్) :** అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో మత సామరస్యం వెల్లివిరిసింది. ఏ రాముడి గుడి కోసం అయితే పోరాటం జరిగిందో.. అదే గడ్డంపై ఇప్పుడు మతాలన్నీ వెనక్కి వెళ్లి.. మానవత్వం ఫరిడవిల్లింది. రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠను స్వాగతిస్తున్నారు ముస్లిం మత పెద్దలు. అంతేకాదు.. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొని, పులకించిపోయారు. అందుకే దీనిని నవ భారతదేశ ముఖం అని పేర్కొనడం జరుగుతోంది. సోమవారం అయోధ్యలో జరిగిన రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇమామ్ డాక్టర్ ఇమామ్ ఉమర్ అహ్మద్ ఇల్యాసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ సాదువుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇది నవ భారతదేశం ముఖచిత్రం. మన అతిపెద్ద మతం మానవత్వం. మనకు దేశమే ఫస్ట్' అని ఇల్యాసీ పేర్కొన్నారు. కాగా, ఈ వీడియోను చూసి సోషల్ మీడియాలో నెటిజన్లు 'నేడు గర్వంగా ఉంది' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ సీన్‌ను చూస్తుంటే నిజంగా రామరాజ్యం ఇలాగే ఉండేదేమో అని పేర్కొంటున్నారు. నటుడు జాకీష్రాఫ్ తదితరులు కూడా హాజరయ్యారు.

# అయోధ్య కార్మికులకు ప్రధాని ప్రశంసలు

## - కార్మికులపై పూలవర్షం చల్లిన మోడీ

**అయోధ్య (ప్రశ్న న్యూస్) :** అయోధ్య రామ మందిర్ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం ప్రధాని మోదీ ఆలయ నిర్మాణంలో భాగమైన కార్మికులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోదీ కార్మికులపై గులాబీ పూలవర్షం కురిపించారు. బుట్టలో పూలను తీసుకుని కూర్చున్న కార్మికులపై చల్లారు. ఇప్పటి వరకు మీరు దేవుడి ఆశీస్సులు పొందారని..ఇప్పుడు మీరు దేశం మొత్తం ఆశీస్సులు పొందుతున్నారని మోదీ అన్నారు. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ కూడా ప్రాణ ప్రతిష్టకు హాజరైన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. శ్రీరాముని పవిత్రోత్సవాన్ని చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. ప్రస్తుతం రామ మందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం మొదటి దశ పనులు పూర్తి చేసి, అనంతరం శంకుస్థాపన చేశారు. దీని తరువాత చాలా పని మిగిలి ఉంది. ఈ మిగిలిపోయిన పనులకు సంబంధించి ప్రధాని మోదీ కార్మికులతో మాట్లాడుతూ.. తమ పనుల్లో వేగం పెంచాలన్నారు. రామమందిర నిర్మాణంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నారని.. వారు పగలు, రాత్రి అనే తేడా లేకుండా శ్రమిస్తున్నారని వారిని కలుసుకుని ప్రోత్సహించారు.

# అయోధ్యలోని రామ మందిర నిర్మాణ సందర్భంగా ఆనందంతో జండా ఎత్తిన మహిళ





Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588